

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :18 సంచిక: 10    హైదరాబాద్    2019 ఫిబ్రవరి    పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com    వార్షిక సభ్యత్వం : రూ.100/-**

# కామారెడ్డి కేం|ద రజతోత్సవం

కామారెడ్డి బాబా కేం|ద రజతోత్సవ వేడుకలు 2019 మే 4,5 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం పంపారు. బాబా |టస్టు చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ ముఖ్య అతిథిగా ఈ కార్య|క్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. బాబా |పేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు. మరిన్ని వివరాలకు సర్వశ్రీ యెల్లంకి రాజేశం (9247239444), సిద్దంశెట్టి వెంకటేశం (9247434392), మురంశెట్టి శ్రీనివాస్ (9248381385) సం|పదించగలరు.

## కదిరిలో మూ|డ్రోజుల బాబా |పేమిక సహవాస్

### 2019 జూలై 27, 28, 29

అనంతపురం జిల్లా కదిరి పట్టణంలో మెహెర్‌బాబా |పేమిక సహవాస్ 2019 జూలై 27, 28, 29 తేదీలలో వరసగా మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు శ్రీ జె. మదనగోపాల్, (గోపి) 09440134526, 09491355969 ఆహ్వాన ప|త్రికలో తెలిపారు. జూలై 27, శనివారం ఉదయం 8 నుండి |పేమికులకు స్వాగతం పలుకుతామని, సహవాస్ కార్య|క్రమం మధ్యాహ్నం 2 నుండి రా|త్రి 9 వరకూ నిర్వహించనున్నామని శ్రీ మదన్ గోపాల్ తెలిపారు. మొత్తం మూ|డ్రోజులలో ఐదు విడతలలో పలు ఆధ్యాత్మిక అంశాలు, మెహెరుడి సందేశాలపై గోష్ఠి నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. కార్య|క్రమంలో పాల్గొనగోరు |పేమికులందరూ తమ వివరాలను 2019 మే 31లోగా తమ ఫోన్ నంబరుకు వాట్సప్ లేదా మరి ఇతర మాధ్యమాల ద్వారా తెలియజేసి సహకరించవల్సిందిగా కోరారు. కాచిగూడ నుండి బయలుదేరే మధురై ఎక్స్‌|పెస్ (17615) కదిరి స్టేషన్‌లో ఆగుతుందన్నారు. కదిరి నుండి తిరుగు |ప్రయాణంలో కదిరి-సికిం|ద్రాబాద్ ఎక్స్‌|పెస్ (12769) వీలుగా వుంటుంది. అలాగే, విజయవాడ నుండి వచ్చేవారికి రైలు నంబరు 17247,ధర్మవరం ఎక్స్‌|పెస్, తిరుగు |ప్రయాణంలో అదే ఎక్స్‌|పెస్ రైలు నంబరు 17246 కదిరి నుండి బయలుదేరడానికి వీలుగా వుంటుందని తెలిపారు. వీలున్నవారందరూ తప్పక హాజరుకావాలని వారు కోరుతున్నారు.

---

## హెల్ప్‌లైన్

**మెహెర్‌బాబా ప|త్రికకు సంబంధించి సూచనలు, సలహాలు లేదా చిరునామాలలో మార్పులు ఇతర|త్రా తెలియజేయాలనుకునేవారు శ్రీ జగన్నాథరావు, కార్యదర్శి, మల్కాజ్‌గిరి బాబా కేం|ద్రం, ఫోన్ - 09490950014, లేదా 9989708441కు తెలియజేయగలరు.**

నీ వాళ్ళని ఎలా ప్రేమిస్తావో, నిన్ను నీవు ఎలా ప్రేమిస్తావో, అదేమాదిరిగా ఇతరులనూ ప్రేమించు. ఎవరి ప్రేమైతే కష్టాలు, బాధలతో పరీక్షించబడుతుందో, వారు అదృష్టవంతులు. ప్రియతముని పట్ల ప్రేమికుని ప్రేమ త్యాగాన్ని కోరుతుంది.

-మెహెర్‌బాబా
**1958** మెహెరాబాద్ సహవాస్

గౌరవ సంపాదకులు
మల్లాది కృష్ణానంద్
**99595-53218,**
**malladisukku@gmail.com**

*వ్యవస్థాపకులు:*
దశిక ప్రసాదరావు
**040-65699611**

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | అమరతిథి స్వర్ణోత్సవ వేడుకలు | 6-10 |
| 3. | మెహెరాబాద్ సహవాస్ | 11-19 |
| 4. | లార్డ్ మెహెర్ | 20-26 |
| 5. | మెహెర్ సుప్రభాతం | 27-31 |
| 6. | మా మాటలు | 32-35 |
| 7. | భక్తులు - శిష్యులు | 36 |
| 8. | నగర సంకీర్తనలు | 37-38 |
| 9. | బాబా ఎడల విశ్వాసం | 39 |
| 8. | జీవిత సభ్యత్వం | 40 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

### మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల **4**వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల **19** లేదా **20**వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. **25**వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# మెహెర్‌స్థాన్ వార్షికోత్సవం, మెహెర్ దర్శ్ ప్రారంభోత్సవం, 2019 ఫిబ్రవరి, 27, 28 తేదీలలో

మెహెర్ దర్శ్ పేరిట నూతనంగా నిర్మించిన మెహెర్‌బాబా మెమోరియల్ హాల్‌ని 2019 ఫిబ్రవరి 27, సాయంత్రం 4 గంటలకు ట్రస్టు చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ ప్రారంభించనున్నారని ఆంధ్రా సెంటర్ కార్యదర్శి, శ్రీ ప్రసాదరాజు తెలిపారు. అలాగే, ఫిబ్రవరి 28, ఉదయం 7 గంటలకు మెహెర్‌స్థాన్ 56వ వార్షికోత్సవ ప్రేమిక సహవాస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా, మెహెర్ దర్శ్ మెమోరియల్ హాలు గురించి అనేక ఆసక్తికర విషయాలు క్లుప్తంగా ఇలా వున్నాయి. ఆంధ్రా పర్యటనలో భాగంగా మెహెర్‌బాబా తొలిసారిగా 1953 జనవరి 22 కొవ్వూరు పట్టణంలోకి అడిగిడుతూనే, తిన్నగా స్థానిక న్యాయవాది, బాబా ప్రేమికుడైన శ్రీ పాలకోడేటి రామలింగేశ్వరరావు గారింటికి వెళ్ళారు. ఆ రోజున ఆయన కుమార్తె పెళ్ళి జరుగుతోంది. బాబా రాక సందర్భంగా వారింటి ముందు పెద్ద పందిరి వేశారు. అందులో ఎత్తైన వేదిక ఏర్పాటు చేసి, పులి చర్మంపై ఓ ఉన్నత ఆసనాన్ని ఏర్పాటు చేశారు. అప్పటికే అక్కడ స్థానిక ప్రజానీకం బాబా రాక కోసం ఎదురు చూస్తున్నారు. అప్పుడు సమయం రాత్రి 8 అవుతోంది. బాబా బాగా అలసిపోయారు. బాబాని విశ్రాంతి తీసుకోమని ప్రేమికులు కోరుతున్నారు. ఐనప్పటికీ బాబా స్థానిక ప్రజానీకానికి దర్శనం ఇచ్చి, పాలకోడేటి వారింట్లోకి వెళ్ళి, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన ఆరతి అందుకున్నారు. ఆ సమయంలో బాబా అక్కడున్న మంచంపై కొద్దిసేపు ఆసీనులయ్యారు. అవతారుడు విశ్రాంతి తీసుకున్న ఆ మంచాన్ని నాటి నుండీ ఎవరూ వినియోగించలేదు. శ్రీ పాలకోడేటి మెహెర్‌బాబాను సాక్షాత్తూ భగవంతునిగా నమ్మి తరించిన వ్యక్తి. మెహెర్‌బాబా రెండవ సారి ఆంధ్రా పర్యటనలో కూడా బాబా శ్రీ పాలకోడేటి వారింటిని సందర్శించారు. అంతక్రితమే తనను మీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసే భాగ్యం ఇవ్వమని కోరుతూ శ్రీ పాలకోడేటి బాబాకు ఓ లేఖను రాశారు. ఆ పర్యటనలో బాబా ఆయన్ని తన పి.యస్‌గా పిలిచారు. బాబా కొవ్వూరులో పర్యటించి నేటికి 65 సంవత్సరాలు పైబడుతోంది. ఐతే, మెహెర్‌స్థాన్‌కు సమీపంలోనే వున్న పాలకోడేటివారి ఇల్లు ఆయన తదనంతరం చాలాకాలంగా నిరుపయోగంగానే వుందని చెప్పాలి. అవతారుడు పునీతం చేసిన ప్రాంగణంలో జ్ఞాపకార్థంగా ఓ నిర్మాణం చేపట్టాలని గత 20 ఏళ్ళుగా శ్రీ ప్రసాద్‌రాజు కృషి నేటికి ఫలప్రదమైందని చెప్పాలి. ఈ ప్రాంగణం చెన్నైలో వుంటున్న వారి ఆఖరి అమ్మాయి శ్రీమతి మీరా దేవికి చెందిందని, వారి అనుమతితో అవతారుడు ఆసీనులైన ప్రాంగణంలో నేడు **మెహెర్ దర్శ్ పేరిట మూడు అంతస్తుల్లో 18 అపార్టుమెంట్లుతో నిర్మించామని,** గ్రౌండు ఫ్లోర్‌లో సుమారు 800 అడుగుల విస్తీర్ణంలో సెంట్రలైజ్డ్ ఎ.సి తదితర ఆధునిక సౌకర్యాలతో కూడిన మెహెర్ మెమోరియల్ హాలును నిర్మించామని, శ్రీ ప్రసాదరాజు తెలిపారు. ఇక్కడ అవతారుని బస సమయంలో వినియోగించిన మంచం, మరి ఇతర అమూల్య వస్తువులను, ఓ మ్యూజియంలాగా, బాబా ప్రేమికులందరికోసం ఇటీవల ఏర్పడిన మెహెర్‌స్థాన్ సేవా ట్రస్టు సంస్థ తరఫున నిర్వహించనున్నట్లు కార్యదర్శి శ్రీ ప్రసాదరాజు తెలిపారు.

## సంపాదకీయం తక్షణావసరం

అవతారుని 50వ అమరతిథి జనవరి 31న జరుపుకున్నాం.
తెలుగువారు తమ కేంద్రాలలో మెహెరుడి అమరతిథిని ఎంతో వైభవంగా జరుపుకున్నట్లు సమాచార భోగట్టా. కాగా, మెహెరాబాద్‌లో అమరతిథి వేడుకలు ఘనంగా జరిగాయి. మెహెరాబాద్‌లో బాబా సమాధి ప్రాంగణంలో జరిగిన అమరతిథి వేడుకల విశేషాలను సంక్షిప్తంగా తెలియజేసే ప్రయత్నం ఈ సంచికలో చేశాం. మెహెరాబాద్‌కు వెళ్ళలేని పాఠకుల సౌలభ్యం కోసం ఈ సమాచారాన్ని ప్రచురించినా, అదంతా పెద్ద కొండను చిన్న అద్దంలో చూపించే ప్రయత్నం మాత్రమేనని చెప్పాలి.

***

నేడు బాబా ప్రేమికులందరూ అవతారుని జన్మదిన వేడుకలు ఫిబ్రవరి 25న పెద్ద ఎత్తున జరుపుకునేందుకు సిద్ధమౌతున్నారు. చాలాచోట్ల ఇప్పటికే ప్రతిరోజూ సాయంత్రం సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అవతారుని సందేశాలపై ప్రసంగాలు ఏర్పాటు చేశారు. మెహెర్‌బాబా అనేక నిత్య జీవిత సత్యాలను ఎంతో సరళంగా, సున్నితంగా చెప్పారు. బాబా ప్రేమికులు తన సత్యప్రేమ సందేశ ప్రతీకలుగా వుండాలన్నారు. నా సందేశాలను వేదికలపై వల్లెవేస్తూ, వాటిని మీరు ఆచరించలేని పక్షంలో, నా సందేశాలపై ప్రసంగాలు చేయొద్దని, పలు సందర్భాలలో, బాబా హెచ్చరించారు.

***

బాబా తన ప్రేమికులు ప్రధానంగా మూడు విషయాలు **1. ప్రేమ 2. సేవ 3. విధేయత,** వారి నిత్యజీవితంలో ఆచరణలో అమలుకు ప్రయత్నం చేయమన్నారు. నిన్ను ద్వేషించేవానిని కూడా నీవు అమితంగా ప్రేమించమన్నారు. మానవసేవయే మాధవసేవని పునరుద్ఘాటించారు. కామ, క్రోధాలను విడనాడి విధేయతతో మసులుకోమన్నారు. ఇవి మీరు అసాధ్యం అనుకుంటే, ఆచరణాత్మకంగా కష్టమని భావిస్తే, నిరంతరం, ప్రతి క్షణం, బాబా నామస్మరణలో గడపమన్నారు. నిత్యజీవన విధానంలో మీ సామాజికపరమైన అన్ని విధులకు హాజరవుతూనే, మీకు తీరిక చిక్కినప్పుడల్లా భగవన్నామస్మరణలో గడపమని బాబా సూచించారు. మీరు కంటితో చూస్తున్న ప్రపంచం నిజం కాదన్నారు. ఇదొక భ్రాంతి అన్నారు. భగవన్నామస్మరణవల్ల ప్రాపంచిక విషయాలు తృణప్రాయమౌతాయన్నారు. తద్వారా పైన చెప్పిన మూడు విషయాలు మిమ్మల్ని అనుసరిస్తాయని హితవు చెప్పారు. మెహెర్‌బాబా సాక్షాత్తూ భగవంతుడు. ఈ యుగావతారుడు.
ఆయన నామస్మరణలో గడపాలనుకోవడం తక్షణావసరం.

***

# అమరతిథి స్వర్ణోత్సవ వేడుకలు



అవతారుని అర్థ శతాబ్ది అమరతిథి వేడుకలు ఘనంగా ముగిశాయి. 2019 జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 దాకా మెహెర్ ప్రేమికులతో మెహెరాబాద్ కళకళలాడింది. దేశం నలుమూలల నుండీ ప్రేమికులు అవతారుని దర్శనార్థం పెద్దఎత్తున తరలి వచ్చారు. ఐతే, ఈ దఫా అమరతిథికి విచ్చేసినవారి సంఖ్య గత ఏడాదితో పోల్చుకుంటే తక్కువేనని చెప్పాలి. ఇందుకు కారణాలు లేకపోలేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది అన్ని రాష్ట్రాల్లో మంచుతుఫానులా చలి ప్రజల్ని గడగడలాండించింది. మెహెరాబాద్‌లో జనవరి 30, 31 తేదీలలో రాత్రిపూట చలి చాలా ఎక్కువగా వుంది. రాత్రిపూట ఉష్ణోగ్రత కనిష్ఠస్థాయిలో 15 – 18 డిగ్రీల నడుమ వుందని చెప్పాలి. వాతావరణంలో వచ్చిన మార్పు వల్ల చాలామంది ప్రేమికులు, ముఖ్యంగా వయస్సురీత్యా పెద్దవాళ్ళు రాబోయే వేసవికాలం ఏప్రిల్ – మే నెలలలో మెహెరాబాద్‌ని సందర్శించాలని నిర్ణయించుకున్నారు. ఏదిఏమైనా, బాబా కోరుకున్నవాళ్ళందరూ అమరతిథిలో పాల్గొన్నారని ట్రస్టు చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ తన స్వాగతోపన్యాసంలో పేర్కొనడం విశేషం. ప్రతిఏటా రమారమిన 90 ప్రపంచ

దేశాలవారు మెహెరాబాద్‌ని సందర్శిస్తున్నారన్నారు. ఈ అమరతిథికి కూడా జపాన్, కొరియా, చైనా తదితర 20 దేశాలవారు విచ్చేశారని అన్నారు. జనవరి 30 సాయంత్రానికి బాబా ప్రేమికులందరూ, ముఖ్యంగా తెలుగు ప్రాంతాలవారందరూ మెహెరాబాద్‌కి చేరుకున్నారు. తెలుగువారందరికీ యం.పి.ఆర్.కి సమీపంలోని ఆరుబయలు ప్రదేశంలో పలుచని గుడ్డ డేరాలలో, నెత్తిమీద ఆచ్ఛాదన ఉంది సుమీ అని చెప్పగలిగే టెంటులలో బస ఏర్పాటు చేశారు. సిమెంటు కాంక్రీటు గదుల్లో వుండేవారు కూడా ఆనాటి చలిని తట్టుకోలేక చాలా ఇబ్బంది పడ్డారు. అలాంటిది న్యూ సైట్‌లో బస వున్న వారెంత కష్టపడి వుంటారో ఊహకందని విషయం కాదు. తెలుగువారికి న్యూ సైట్‌లో ఈ ఏడాది మాత్రమే. వచ్చే ఏడాదికి సి, డి, హాస్టల్‌లో వస్తుందని ఒకరంటే, ఈ ఆరుబయలు బస ఎవరికి కేటాయించినా అది నేరమే అవుతుందని ఛలోక్తిగా జవాబిచ్చాడు ఆతని మిత్రుడు. ఇలాంటి గుడ్డ గుడారాలలో బస ఏర్పాటు చేశామని చేతులు దులుపేసుకునేకంటే, అమరతిథికి వచ్చే ప్రతివారికీ బాబా ట్రస్టు బస ఏర్పాటు చేయలేదని తేల్చి చెప్పడం మేలని పలువురు అభిప్రాయపడ్డారు. ఎవరి భోజన, బస ఏర్పాట్లు వారే చేసుకోవడం ఉభయకుశలోపరని అనడం సబబు. ఆధునిక టెంట్ హౌసులు ఎన్నో లభిస్తున్నా,





గత రెండు దశాబ్దాలుగా పత్రికాముఖంగా ఇదే విషయమై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరైన స్పందన లేకపోవడం విచారకరం. అమరతిథి స్వర్ణోత్సవ వేడుకల్లో న్యూ సైట్ అనబడే ఆరుబయలు బస ఏర్పాట్లకు భయపడే చాలామంది ప్రేమికులు రాలేదన్నది అందరికీ తెలిసిన విషయం. ఇకనైనా ట్రస్టువారు ఈ విషయంపై దృష్టిని సారించాలని బాబా ప్రేమికులు కోరుతున్నారు. వాతావరణంలో వచ్చిన ఈ మార్పు వల్లనో ఏమో ఈసారి జనవరి 31న దిగువ మెహెరాబాద్‌లో ధుని ప్రజ్వలన కార్యక్రమాన్ని రద్దు చేశారు. కాగా, అవతారుని దర్శనానికై జనవరి 30 అర్ధరాత్రి నుండి జనవరి 31 వరకూ మొత్తం 45 టోకెన్లు ఇచ్చారు. ప్రతి ఏడాది మాదిరి ఒక్కో టోకెను నంబరును 500 మందికి కేటాయించారు. ఒకటవ నంబరు తీసుకున్నవారు రాత్రి 12 గంటల సమయంలో బాబా దర్శనానికై క్యూలో నిల్చున్నారు. కాగా, 11, 12, నంబర్లువారికి ఉదయం 7 గంటలలోపునే దర్శనం లభించింది. టోకెను నంబరు 30 –35 వారికి సాయంత్రం 5 గంటలు దాటాకగాని దర్శనం లభించలేదు. అవతారుని సమాధి లోపల నిల్చుని బాబాని దర్శించుకునేలా అక్కడున్న పాలరాతికి అడ్డంగా వుంచిన చెక్క నిర్మాణం క్యూ వేగం పెంచుతుందని నిర్వాహకులు భావించారు. కానీ, ఆ కొయ్య ఆటంకమే కానీ పెద్ద ప్రయోజనకారి ఏమాత్రం కాదని అత్యధికుల అభిభావన. ట్రస్టువారిచ్చిన 45 టోకెన్ల ద్వారా రమారమిన 22 వేల మంది మాత్రమే క్యూలో నిల్చుని బాబాని దర్శించుకున్నారు. సమీప గ్రామాల నుండి వచ్చిన మరో 20 వేల మంది బాబా సమాధి ప్రాంగణం నుండే అవతారుడ్ని దర్శించుకుని వెనుతిరిగారని చెప్పాలి. జనవరి 30 నుండి ఫిబ్రవరి 1 దాకా అమరతిథి వేదికపై



పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జనవరి 30 నుండి వరుసగా ప్రతి రోజూ అమరతిధి వేదికపై ఒక్కొక్కరోజు ఒక్కో భాష చొప్పున తెలుగుతో సహా పలు బాషలలో ప్రార్ధనలు చదివారు. ఈ దఫా చైనా, కొరియా, జపాన్ నుండి వచ్చిన ప్రేమికులు వారి భాషలో ప్రార్ధనలు చేశారు. తెలుగువారు అవతారుని సందేశాలపై పాటలు,లఘునాటికలు,చిన్నారుల నృత్యాలు ప్రదర్శించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల నుండి పలువురు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీమతి నీరజా సుబ్రహ్మణ్యం బృందం, శ్రీకాకుళం, బాలికలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేమికులను ఆకట్టుకుంది. అలాగే, శ్రీమతి పద్మావతి, శ్రీ పండుగ రమణ, హైదరాబాద్ తదితరులు పాడిన గీతాలు ప్రశంసలు పొందాయి. ఐతే, సాంస్కృతిక కార్యక్రమాలు అధికభాగం నాసిరకంగా వున్నాయనే చెప్పాలి. పాట పాడతామన్న అర్జీదారులందర్నీ ఏకగాటినకట్టి సాదరంగా వేదికపై ఆహ్వానించడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. మరోవిశేషం ఏమంటే సమయం తక్కువగా వుందని, పాటపాడేవారికి 2 నిముషాల్లోనే మైక్ కట్ చేయడం గత ఏడాది మాదిరిగానే చేశారు. ఏదిఎలాగున్నా హైదరాబాద్ యువత ఈ కార్యక్రమాలన్నింటినీ యావత్తు ప్రపంచం వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేసింది. అలాగే, ఎగువ మెహెరాబాద్‌లో గల మ్యూజియంలో ఇంతవరకూ ప్రేమికులు చూసివుండని అవతారుడు వినియోగించిన వస్తువులను కొన్నింటిని ప్రదర్శనకై వుంచారు. ఐతే, ఈ విషయం చాలాకొద్దిమంది మాత్రమే గమనించడంతో, అక్కడంత రద్దీ లేకుండింది. బాబా సమాధి ప్రక్కన గల బాబా గదికి జనవరి 30, 31 తేదీలలో ప్రేమికులు బారులు తీరి దర్శించుకున్నారు. అలాగే, దిగువ మెహెరాబాద్‌లో ఏర్పాటు చేసిన పలు ఎగ్జిబిషన్ స్టాల్సుని కూడా ప్రేమికులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. శ్రీ కొల్లి రామారావు , విజయనగరం,




पुढारी

# ५५ हजार मेहेरप्रेमींनी पाळले मौन!

## मेहेरबाबांचा अमरतिथी सोहळा; देश-विदेशातून भाविकांची उपस्थिती

नगर : प्रतिनिधी

శ్రీ మోహన్‌దాస్, ధర్మవరం, అలాగే నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, తదితర జిల్లాల నుండి బాబా ప్రేమికులు పెద్ద బృందంగా హాజరయ్యారు. వీరిలో చాలామంది స్వచ్ఛంద సేవాదళంగా తమ సేవలు అందజేశారు. ఈ ఏడాది రమారమిన 1500 మంది బాబా ప్రేమికులు వాలంటీర్లుగా సేవలందించారని శ్రీధర్ కేల్కర్ అన్నారు. అమరతిథి వేదికపై ఆంధ్రా సెంటర్ అధ్యక్షులు శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ బాలగోపాల మెహెర్‌ఈసా కార్యక్రమాలను నిర్వహించారు. అన్నింటికంటేమిన్నగా, ఎగువ మెహెరాబాద్‌లోని విజయవాడ వారి రెస్టారెంటు మునుపటికంటే ఎక్కువగా పలువుర్ని ఆకర్షించింది. ఆంధ్రా రెస్టు హౌసు పూర్తిస్థాయిలో 450 మందికి భోజన – బస ఏర్పాటు చేశింది. అమరతిథి మూడ్రోజులూ బాబా దర్శనార్థం ఎగువ మెహెరాబాద్‌కి వెళ్ళేవారందరికీ ఉచిత రవాణా సౌకర్యం, వయస్సుమీరిన వారందరికీ పరుపులు, మంచాలు ఏర్పాటు చేశారు. నీటి లభ్యతలేని ఈ ప్రాంతంలో, ఆ సమస్య ఎరుగని రీతిలో రెస్టు హౌసు నిర్వాహకులు కృషి చేశారు. నిజామాబాద్ జిల్లాలోని వర్ని గ్రామం నుండి, తూర్పు గోదావరి జిల్లాలోని జొన్నాడ తదితర గ్రామాల నుండి విచ్చేసిన బాబా ప్రేమిక బృందం రెస్టు హౌసులో చక్కని భోజన–అల్పాహార సౌకర్యం కల్పించారు. ఫిబ్రవరి 1 సాయంత్రం నుండి బాబా సమాధి లోపల ఏర్పాటు చేసిన కొయ్యను తొలగించారు. ఫిబ్రవరి 2 సాయంత్రం, ఆ మర్నాడు బాబా ప్రేమికులు బాబాకు తిరిగి ప్రణమిల్లి శెలవ్ తీసుకున్నారు.

**ధారావాహిక సీరియల్, హిందీ-మరాఠీ ప్రేమికులతో**

# మెహెరాబాద్ సహవాస్

(గత సంచిక తరువాయి)

బాబా వేదిక మీద కూర్చున్నాక, అందరూ వచ్చారా? అని వాకబు చేశారు.
ఇంకా ఎవరైనా బయట వున్నారేమో చూడండి!!
అలా ఎవరైనా వుంటే వాళ్ళను కూడా లోపలికి పిలవండన్నారు.
చుట్టూ కలియచూస్తూ ఛలోక్తిగా
ఇక్కడ వున్న ప్రతి వారి బుగ్గలు గుండ్రంగా నున్నగా వున్నాయన్నారు.
నేనయితే చాలా నీరసంగా ఉన్నానన్నారు.
బాబా తీవ్రమైన జ్వరంతో, కారు ప్రమాదం తాలుకా
గాయాలతో బాధ పడుతున్నప్పటికి ఎంతో అందంగా కనపడుతున్నారు.
చాలా సంతోషంగా అగుపిస్తున్నారు.
నిన్న రాత్రి నిద్రపట్టని వారెవరైనా వున్నారా? అని అడిగారు.
ఎవరూ తమ చేతులు ఎత్తక పోయేసరికి
నేనొక్కడినే నిన్న రాత్రి నిద్రపోలేదని అన్నారు.
మెహెరాబాద్‌లో ఈ సహవాస్‌లో పాల్గొంటున్న సమయంలో
ఎలాంటి ఆలోచనలు లేకుండా
దేని గురించి చింతించకుండా ప్రశాంతంగా
సహవాస్ కార్యక్రమంలో పాల్గొనమని సూచించారు.
ఈ సహవాస్ సమయంలో మీ అందరితో, ప్రతి ఒక్కనితో,
వ్యక్తిగతంగా కలుసుకుంటానని బాబా అన్నారు.
పాకిస్తాన్‌లోని లాహోర్ నుండి వచ్చిన
కవిపండితులు సాహెబ్ ఆస్మిని చూసిన బాబా
ఆతడ్ని ఒక్క క్షణం నిలబడమన్నారు.
ఆ తర్వాత, బాలక్ భగవాన్‌ని వచ్చి వేదిక మీద తన ప్రక్కన కూర్చోమన్నారు.
సహవాస్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ
తమ ఎడమ భుజానికి పసుపు పచ్చని బ్యాడ్జి కట్టుకోవడం చూసి,
ఇవి ఎందుకు కట్టారని, మండలి సభ్యుడైన పెండూని ప్రశ్నించారు.
సహవాస్ కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి, వారి బస, భోజనశాలలోకి

వెళ్ళేందుకు గుర్తింపుగా ఈ బ్యాడ్జిలు కట్టామని పెండూ చెప్పారు.
ఇంతలో సహవాస్‌లో పాల్గొంటున్న ఓ సహవాసి కలగజేసుకుని
ఇది మాకొక జ్ఞాపిక అన్నారు. ఇదిలాఉంటే దాది కేరేవాలా అనే ప్రేమికుడు
ఈ బ్యాడ్జిని తన భుజానికి కట్టకోకబోవడం చూసి నీవు కూడా ఈ బ్యాడ్జిని
కట్టుకోమని, బాబా ఆతడ్ని ఆదేశించారు. ఆ తర్వాత సహవాసీలతో మాట్లాడుతూ,
ఇక్కడున్నంత సేపు హాయిగా సంతోషంగా ఉండండని అన్నారు.
మీ కష్టాలు, సమస్యలు అన్నింటిని మర్చిపోండన్నారు.
మీ కుటుంబ సమస్యల్ని మరిచిపోయి నా సమక్షంలో హాయిగా వుండమన్నారు.
నేను చాలా నీరసంగా ఉన్నాను. జ్వరంతో ఉన్నాను.
కారు ప్రమాదంలో తుంటి ఎముకకు జరిగిన గాయం తాలుకా నొప్పితో
బాధ పడుతున్నాను. ఇన్నింటి నడుమ కూడా నేనెంతో ఆనందంగా ఉన్నాను.
నేను శాశ్వత ఆనంద స్వరూపుడిని అన్నారు.
సహవాస్‌లో బాబా చెబుతున్న మాటల్ని, బాబా ప్రేమికుడైన దిగంబర్ గాడేకర్
తన నోట్ బుక్‌లో శ్రద్ధగా రాసుకుంటున్నాడు. గాడేకర్ కేసి బాబా చూస్తూ, ఛలోక్తిగా
నేనెప్పుడైన అడిగితే నువ్వు ఏమి రాసుకున్నావో గుర్తు చేయమని అన్నారు.
నాకిప్పుడు 60 ఏళ్ళు నిండాయి. 60 తర్వాత జ్ఞాపక శక్తి తగ్గుతుంది కదా అన్నారు.
మరో ప్రేమికుడు ఫెర్రంబాక్స్‌వాలా, బాబా చెబుతున్న మాటల్ని షార్ట్‌హాండ్‌లో
రాసుకుంటున్నాడు. బాబా ఆతడ్ని ఉద్దేశించి, నేను చెప్పే మాటల్ని కుదించి
రాయబోకు. మధ్య – మధ్యలో మాటల్ని ఎగురగొట్టొద్దు, అని నవ్వుతూ అన్నారు.
ఫెర్రం షార్ట్‌హాండ్‌లో రాస్తున్నందువల్ల బాబా ఈ మాదిరిగా చలోక్తిగా అన్నారు.
సహవాస్ అంటే ఏమిటో వివరిస్తూ, బాబా ఇలా అన్నారు.
సహవాస్ అంటే ప్రేమను ఇచ్చిపుచ్చుకోవడమే అన్నారు.
నేనిచ్చేటువంటి ఈ సహవాస్ చిట్ట చివరిది అన్నారు.
కాబట్టి, మీరందరూ సంతోషంగా, వీలైనంత ప్రేమను తన నుండి పొందండన్నారు.
ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోండి. “నేను ప్రేమ మహాసముద్రుడిని” అన్నారు.
ఆ సముద్రంలోనుంచి మీరు ఎంత ప్రేమను పొందగల్గుతారో
అది మీపై ఆధారపడి ఉంటుందన్నారు.
నన్ను మీరెలా ప్రేమించాలనేది నేను చెప్పనవసరం లేదు.
మీరుగా ఓ ప్రయత్నం చేయండి.
ఓ స్త్రీ లేదా పురుషుడు – ఇద్దరూ ప్రేమలో వున్నారనుకోండి.
వారెలా ప్రేమించుకోవాలని ఎవరైనా ప్రత్యేకంగా చెప్పాలా?
ఒకటి మాత్రం కరెక్ట్. అదేమంటే నేనయితే మీకెంతకావాలంటే

అంత ప్రేమను అందించడానికి సిద్ధంగా వున్నాను.
ఇక మీరెంత పొందుతారో అది మీపైనే ఆధారపడివుంటుంది.
సులభమైన మార్గం ఏమంటే, మీరు ఇక్కడున్నంత సేపు మీ ఇల్లు,
కుటుంబం ఇతర ప్రాపంచిక విషయాలన్నింటిని మరిచిపోయి
నేను చెప్పేదాన్ని శ్రద్ధగా ఆలకించండన్నారు.
ఇది అత్యంత ప్రధానం అన్నారు.
నా నుండి మీరు,అధికాధికమైన ప్రేమను పొందాలన్నప్పుడు
ఇది మీరు తప్పక పాటించవలసిన ప్రప్రధమ విషయం అన్నారు.
రెండవది ఇక్కడున్నంతసేపు మీరు సుఖంగా ఉండండి.
ప్రతి రోజూ రాత్రి మంచి నిద్ర పోండి.
దానివల్ల ఆ మర్నాడు నా సహవాస్‌కు వచ్చినప్పుడు
ఎంతో ప్రశాంతంగా ఉండగల్గుతారు.
నేను భగవంతుడ్ని. మీరు కనుక నా ఎదుట, నిద్ర మత్తులో ఉన్నట్లయితే,
మీరు భౌతికంగా నా ఎదుట కూర్చున్నా, నా నుండి దూరంగా ఉన్నట్లవుతుంది.
సహవాస్ అంటే సన్నిహిత సహచర్యం.
అందుకని, మీరు నాతో కలివిడిగా వుంటూ,
నాకు మరింత సన్నిహితంగా ఉండేందుకు ప్రయత్నించండి.
సహవాసీలలో ఒకరైన నిరంజన్ సింగ్ దూరంగా కూర్చుని ఉన్నాడు.
బాబా అతనికేసి చూసి, నీవు నా నుండి దూరంగా, నాకు కనపడకుండా
కూర్చోవాలనుకుంటున్నావా? అనగానే నిరంజన్ సింగ్ గట్టిగా నవ్వాడు.
ఆ తర్వాత సహవాస్ అంటే ఏమిటో మరింత వివరణ ఇస్తూ బాబా ఇలా అన్నారు.
సహవాస్ అంటే ఇద్దరు ప్రేమికుల నడుమ ఇచ్చి-పుచ్చుకునే సహచర్యం.
ప్రేమికుడు -ప్రియతముల నడుమ ఇచ్చి పుచ్చుకునేందుకు ఏం వుంటుందో
ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. ఈ విషయమై వివరణలు, ప్రవచనములు ఇయ్యవల్సిన
అవసరం లేదంటూనే బాబా ఇలా అన్నారు.
ఓ నెల రోజుల క్రితం బొంబాయిలో నా సన్నిహిత ప్రేమికులకు దర్శనం -ప్రేమిక
సహవాస్ ఏర్పాటు చేశాను. ఆ సహవాస్ మధ్యాహ్నం ఏర్పాటు చేశారు.
నేను సహవాస్‌లో పాల్గొనేందుకు కారు దిగి సహవాస్ హాల్లోకి వెళ్తుంటే,
మరో ఇద్దరు నాలాగానే వాళ్ళూ కారు దిగారు.
వారిద్దరూ కూడా కుంటుతున్నారు.
మీకు తెలుసు కదా, ఈ మధ్య జరిగిన కారు ప్రమాదం వల్ల
చేతి కర్రల సహాయంతో నేను నడుస్తున్నాను.

నేను చెప్పిన ఇద్దరిలో ఒకరు హెూమా దాదా చాన్జీ.
రెండవ అతను, అతని సోదరుడు దారా వున్నారు.
వీరిద్దరూ నాకు చెరోప్రక్కన నిల్చున్నారు.
దారా పాదం బెణికింది. హెూమా కాలికి ఆపరేషన్ జరిగింది.
అందువల్ల వారిద్దరూ కుంటుతున్నారు.
ఈ మాదిరిగా వాళ్ళిద్దరూ నాకు చెరోప్రక్కన కుంటుతూ నడిచారు.
సహవాస్ అంటే ఇదే - భౌతిక సహచర్యం అన్నారు.
ఐదు నిమిషాల తర్వాత ప్రార్ధనలు చేద్దాం. ఆ తర్వాత మీరు నన్ను కలవవచ్చు.
నాకు పూల దండలు వేసి, నా దర్శనం, ఆలింగనం చేసుకోవచ్చు.
అయితే మీరు ఒకరి తర్వాత ఒకరు క్యూలో రండి.
లేదంటే, గందరగోళం జరుగుతుంది. తొందరేమీ లేదు.
చాలా సమయం ఉంది. నా పూర్తి సమయాన్ని ఈ సహవాస్‌కే కేటాయిస్తాను.
మీరు నన్ను దగ్గరగా కలవవచ్చు. నేను మీకు చాలా సంతోషంగా,
ఆనందంగా ఉన్నట్లు కనిపిస్తుంది. బాబా చాలా ఆరోగ్యంగా ఉన్నాడనిపిస్తుంది.
కాని, నేను ఈ విశ్వం కోసం పడుతున్న బాధ మీకెలా తెలుస్తుంది.
ఈ విశ్వం కోసం నేనెంత బాధపడుతున్నానో నాకొక్కనికే తెలుసు.
1955 నవంబరు-డిశంబరు నెలలలో మెహెరాబాద్‌లో సహవాస్ ఏర్పాటు
చేశాం కదా!!. ఆనాడు ఆ సహవాస్‌కి కేవలం పురుషుల్ని మాత్రమే
అనుమతించడమైంది. ఆనాడు చాలామంది, మహిళల కోసం కూడా
ప్రత్యేక సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.
వారికీ సహవాస్ భాగ్యం కలిపించమన్నారు.
అందుకోసమే ఈసారి స్త్రీ, పురుషులిద్దరూ హాజరుకావాలని ఆహ్వానించాం.
ఈ సహవాస్ ప్రత్యేకంగా స్త్రీల కోసమే ఏర్పాటు చేయడం జరిగింది.
అయినప్పటికి స్రీల సంఖ్య తక్కువగా వుంది.
దూర ప్రాంతాల నుండి వచ్చే స్త్రీలు ఒంటరిగా ప్రయాణం చేయలేరు కాబట్టి,
పురుషులను కూడా ఈ సహవాస్‌కు అనుమతించడమైంది.
ఐతే, ఈ సహవాస్‌లో స్త్రీల సంఖ్య కంటే పురుషుల సంఖ్యనే ఎక్కువగా వుంది.
స్త్రీలను ఆహ్వానిస్తే, మరి వారి పిల్లల మాట ఏమిటని ప్రశ్నించారు.
నేను పిల్లల్ని ఈ సహవాస్‌లో పాల్గొనేందుకు ఇష్టపడలేదు.
ఎందుకంటే, వారందరూ వస్తే ఇక్కడ కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది.
అందుకని పిల్లల్ని అనుమతించ లేదు.
అదే పురుషులు ఇంటివద్దనే వుండి పిల్లల బాగోగులు చూసుకోమని చెప్పివుంటే,

ఖచ్చితంగా స్త్రీలు ఇంకా ఎక్కువ మంది వచ్చివుండేవారు.
ప్రార్థనలు అయిపోయిన తర్వాత మీరు నన్ను కలవడానికి వచ్చినప్పుడు
మీ హృదయపూర్తిగా నన్ను ఆలింగనం చేసుకోండి.
అందుకు ఈ రోజు కేటాయించడమైంది.
మీలో సగం మంది జలుబుతో బాధ పడుతున్నారు.
అదే జలుబు నాకు అంటుకుంటే ప్రస్తుతంఉన్న ఈ జ్వరానికి
ఆ జలుబు తోడవుతుంది. అయితే ఒక మాట గుర్తుంచుకోండి.
నా నుండి మీరు ఎలాంటి మహత్యాలు ఆశించకండి.
నేనింతవరకు ఎన్నడూ ఎలాంటి మహత్యం చేయలేదు.
నేను ఈ శరీరం వదిలిపెట్టేలోగా ఒకే ఒక మహత్యాన్ని చేస్తాను.
అదేమంటే నా మౌన విరమణ. అయితే మరోమాట,
నేను మహత్యాలు అంటూ చేస్తే, అది నా నిజమైన ప్రేమికుల ద్వారా చేస్తాను.
అయితే, వారెలా చేయగలుగుతారు అని ప్రశ్నిస్తే,
ఇక్కడ చేసిన ఏర్పాట్లన్నీ నా ప్రేమికులు ద్వారా చేసిన మహత్యమే అన్నారు.
ఈ ఏర్పాట్లన్నీ ఎలా సాధ్యమయినాయో మీకు ఏమాత్రం తెలియదన్నారు.
ఈ ఏర్పాట్ల బాధ్యతల్ని మండలి సభ్యుడైన పెండూకు అప్పజెప్పాను.
అతని ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో మీరే చూడండి.
ఇటీవల జరిగిన ఒక ఆటో ప్రమాదంలో, అతని మెదడుకు గట్టి గాయం అయింది.
అతను దేని గురించి స్పష్టంగా ఆలోచించ లేడు. మాట్లాడలేడు.
అలాంటివానికి ఈ సహవాస్ ఏర్పాట్ల బాధ్యతను అప్పగించాను.
దానికి అదనంగా, ఈ సహవాస్ ఏర్పాట్లకు, నేను చాలాకాలం, అనుమతివ్వలేదు.
నేను నాలుగు రోజుల క్రితం మెహెరాబాద్‌కు వచ్చాను.
మెహెరాబాద్‌లో పనులెలా జరుగుతున్నాయో చూద్దామని వచ్చాను.
పెండూ నా వెంటనే వున్నాడు. ఆతను కళ్ళనీళ్ళపర్యంతమయ్యాడు.
నాలుగు రోజుల క్రితం వరకు ఇక్కడ ఏమీ లేవు.
సహవాసీల కోసం టెంట్లు లేవు.
స్నానాల గదులు లేవు. పాయఖానా గదులు లేవు. కరెంటు లేదు.
మరో మండలి సభ్యుడైన పాద్రీ గురించి చెబుతూ,
ఆతని ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుంది అన్నారు.
అతగాడు నడుం నొప్పితో బాధపడుతున్నాడు.
అతను ఎక్కువసేపు నిలబడి ఇక్కడ పని చేయించలేని పరిస్థితిలో ఉన్నాడు.
అయితే ప్రస్తుతం అతనే ఇక్కడ పనులన్నింటినీ చూస్తున్నాడు.

పెండూ, పాద్రీలిద్దరికీ, మండలి సభ్యుడైన విష్ణు సహాయం చేస్తున్నాడు.
అయితే విష్ణుకి ఇటీవల జరిగిన ప్రమాదంలో అతని నరాలు బాగా దెబ్బతిన్నాయి.
ఎంత చిన్నపని చేసినా, నరాల నిస్సత్తువతో త్వరగా అలసి పోతున్నాడు.
ఈ ముగ్గురు వెనక్కాల, నా కార్యదర్శి ఆదీ. కె. ఇరానీ ఉన్నాడు.
ఈ కార్యక్రమాల ఏర్పాటులో ఆదీ  ప్రధాన పాత్రధారి అని చెప్పాలి.
అతను రాత్రనకా పగలనకా ఈ పనులు ఎలా చేస్తున్నాడో
మీరు చూస్తే గాని నమ్మలేరు. అతగాడు రాత్రి 2 గంటల దాకా
ఈ పనులన్నింటిని పూర్తిచేసిగాని నిద్రపోయేవాడు కాదు.
ఈ పనులతో పిచ్చెక్కిపోతోందని ఆదీ నాకు ఫిర్యాదు చేశేవాడు.
సహవాస్‌కు విచ్చేసే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది అని,
ఒక గ్రూప్ నుండి మరొక గ్రూప్‌లో తమ పేర్లు నమోదు చేయమని చెప్పేవాళ్ళు
కొందరయితే, మరికొంతమంది కొత్తగా వస్తున్నామని చెప్పేవాళ్ళతో
తాను విసిగెత్తిపోతున్నాననేవాడు. ఇక్కడ నిల్చున్న ఏరుచ్‌ను చూడండి.
ఇతగాడు ఓ పెద్ద మహత్యం. గత కొన్ని రోజులుగా కొన్ని క్షణాలపాటు
కూడా విశ్రాంతి లేదతనికి. పగలంతా అతగాడు నేను చెప్పిన పనులతో
సతమతమౌతాడు. నా దగ్గర రాత్రి కాపలాదారుడిగా కూడా ఉంటాడు.
ఇన్నింటి నడుమ సహవాస్ రోజు రానే వచ్చింది.
అన్ని ఏర్పాట్లు చక్కగా చేశారు. అన్నీ సక్రమంగా ఉన్నాయి.
అయితే మరో మరచిపోలేని విషయం ఏమంటే, తమ సహాయం అందజేయడానికి
కొంతమంది స్వచ్ఛందంగా, ముందుగానే మెహెరాబాద్‌కు వచ్చి రాత్రింపగళ్ళు
శ్రమించారు.  మండలి సభ్యులైన ఐదుగురు– ఏరుచ్, ఆది, పెండూ, పాద్రి, విష్ణులకు
తోడుగా ఇంకా చాలామంది ప్రేమికులు ఈ సహవాస్ కార్యక్రమానికి వాలంటీర్లుగా
పనిచేశారు. హమీర్‌పూర్ నుండి వచ్చిన పుకార్ అనే ప్రేమికుడు
సహవాస్ జరుగుతున్న పందిరికి దూరంగా ఓ చివరన నిల్చుని ఉన్నాడు.
బాబా అతనికేసి చూసి ఛలోక్తిగా ఇలా అన్నారు.
లౌడ్‌స్పీకర్‌లో నేను చెబుతున్న విషయాలు
నీకు వినపడని పక్షంలో, నీవు అక్కడ నుండి ఓ చేతి రుమాలు కానీ జెండా నొకదాన్ని
ఓ సంకేతంగా ఊపమని అన్నారు.
ఇప్పుడు ప్రార్థనా సమయం అని ప్రకటించారు.
బాబా తన చేతులు కడుక్కుని లేచి నిలబడ్డారు. హమీర్‌పూర్ నుండి వచ్చిన
కేశవ్ నారాయణ్ నిగం, ఢాకే ఫాల్కర్, మెహెరాబాద్
వీరు ఇద్దరూ బాబా మౌనంగా, సంజ్ఞలతో చెబుతున్న విషయాల్ని

హిందీ, మరాఠీ బాషలలో అనువదిస్తున్నారు.
పర్వర్దిగార్ పార్థన, పశ్చాత్తాప ప్రార్థన ఆయా భాషలలో చదివారు.
పర్వర్దిగార్, పశ్చాత్తాప ప్రార్థనలు చదువుతుండగా
బాబా తన చేతివేళ్ళను సహవాసీలవైపు చూపెడుతూ వేగంగా కదుపుతున్నారు.
ఇదేదో అనుకోని సంఘటనను బాబా తరిమికొడుతున్నట్లు అనిపించింది.
కొన్ని క్షణాలు బాబా తన కళ్ళు ముసుకున్నారు.
ఒక చేతి వేళ్ళను మరో చేతివేళ్ళతో తాకారు.
పశ్చాత్తాప ప్రార్థన చదివేందుకు ముందు,
సహవాస్‌కు హాజరయిన స్త్రీ, పురుషులు – ఇద్దరిని
ప్రార్థనా సమయంలో తన వైపు దృష్టిసారించమన్నారు.
ప్రార్ధన అయిపోయిన తర్వాత, బాబా తన రెండు చెంపలను చేతులతో నెమ్మదిగా
కొట్టుకున్నారు. బాబా ఈ మాదిరిగా చేస్తుంటే పుకార్ తల్లి తన్నుకొస్తున్న తన దుఖాన్ని
ఆపుకోలేక, బాబా... బాబా అని కళ్ళంబడి నీళ్ళు పెట్టుకుంది.
ప్రార్ధనలు పఠించడం పూర్తయ్యాక బాబా పుకార్‌ను పిలిచి తన తల్లికి ఏమయిందో
కనుక్కోమని చెప్పారు. పుకార్ తన తల్లిని బాబా దగ్గరకు తీసుకొచ్చారు.
దాంతో బాబా ఆమెను ఓదార్చి గట్టిగా ఆలింగనం చేసుకున్నారు.
కేశవ్ నారాయణ్ నిగమ్ బంధువొకరు కూడా
ఆమెకు వస్తున్న కన్నీటిని ఆపుకోలేక పోయింది.
ఆమెను కూడా బాబా పిలిచి, తన ఆలింగనం ఇచ్చారు.
ఈ మాదిరిగా మీరందరూ ఏడవడం ప్రారంభిస్తే
నేను కూడా ఆ పని చేయాల్సివస్తుందని నవ్వుతూ అన్నారు.
దర్శన కార్యక్రమానికి స్త్రీలు ముందుగా క్యూలో వచ్చి
వారి వంతు వచ్చినప్పుడు వారితో తీసుకొచ్చిన పూలహారాన్ని
తన కుడి చేతిపై వుంచమని సూచించారు.
స్త్రీల వంతు అయిపోయినాక, పురుషుల పక్షాన ప్రప్రధమంగా బాలక్ భగవాన్ వచ్చి
దర్శనం చేసుకుని అతను తనతో తెచ్చిన పూలదండను వేయాలని చెప్పారు.
బాలక్ భగవాన్ తర్వాత, పురుషులందరూ క్యూలో వచ్చి దర్శనం చేసుకోమని
సూచించారు. ధాకే ఫాల్కర్ గారి భార్య, శ్రీమతి సంజీవనీ ధాకే
బాబా చెప్పిన విషయాల్ని మరాఠిలో తర్జుమా చేసి చెప్పింది.
ఇంతలో బాబా కలగచేసుకుని మీరందరూ.. నా పిల్లలే.
మీలో ఎవ్వరికి కూడా నా ఆలింగనం దొరకకుండా పోదు.
అందరికీ నా ఆలింగనం లభిస్తుంది. కాబట్టి ఒక క్రమపద్ధతిలో,

ఎలాంటి గడబిడ లేకుండా క్యూలో వచ్చి దర్శించుకోండని అన్నారు.
బాబాకు అంతక్రితమే తెలిసిన వారిని కాకుండా, క్రొత్తగా వచ్చిన వారినందరినీ,
ఆయా గ్రూపు లీడర్లు పేరు పేరున బాబాకు పరిచయం చేశారు.
బాబా కొందరితో జోక్స్ వేశారు. కొందరికి సలహా ఇచ్చారు.
కొందరిని తిరిగి ఎప్పుడు వెడుతున్నారని అడిగారు.
మరికొందరిని ఉద్యోగంలో సెలవిచ్చారా? అని వాకబు చేశారు.
సెలవు మంజూరు చేయడంలో ఏదైనా సమస్య ఎదురయ్యిందా? అనీ అడిగారు.
చదువుకునే విద్యార్థులు దర్శనానికై వచ్చినప్పుడు వారి చదువుపై దృష్టి సారించమని చెప్పారు. సి.డి. దేశ్‌ముఖ్ కుమార్తెలతో మాట్లాడుతూ సహవాస్ కార్యక్రమం ముగియగానే నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళండి. బాగా చదువుకోండి అని సలహా ఇచ్చారు. హింది, మరాఠి సహవాస్‌లో వచ్చిన చాలా మంది ప్రేమికులు బాబా సమక్షంలో చంటిపిల్లల్లా కన్నీరు పెట్టుకున్నారు.
బాబా కౌగిలిలో చిన్న పిల్లల మాదిరి కన్నీరు పెట్టుకున్నారు.
స్త్రీ, పురుషుల ఇరువురు విషయంలోనూ ఇలా జరిగింది.
బాబా ఆలింగనంలో కన్నీటి పర్యంతమయ్యారు. హమీర్‌పూర్ నుండి వచ్చిన స్త్రీలను కేశవ్ నారాయణ్ నిగం బాబాకు పరిచయం చేశారు.
కొత్తగా వచ్చినవాళ్ళని, తనకు కూడా పరిచయంలేని వారిని,
బాబాకు స్వయంగా పరిచయం చేసుకోమన్నారు కేశవ్‌జీ.
ఈ కార్యక్రమంలో అయన గారు ఎంతగా తాదాత్మ్యం చెందారనేదానికి ఉదాహరణగా ఈ చిన్న విషయాన్ని మచ్చు తునకగా చెప్పొచ్చు. కేశవ్‌జీ భార్యా, తల్లి వంతు వచ్చి వారు బాబా ఎదుట నిల్చినప్పుడు, అమ్మా మీరు ఎవరు? ఎక్కడ నుండి వచ్చారు? అని ప్రశ్నించారు. వాళ్ళు నవ్వుతూ... అది మీకే తెలియాలి అని అనడంతో కేశవ్‌జీ వాస్తవ స్థితిలోకి వచ్చారు. ఈ విషయమై బాబా కూడా కడుపార నవ్వారు.
ఈ సందర్భంలో బాబా ఛాన్జీ గురించి గుర్తు చేశారు.
ఛాన్జీ బాబాకు గొప్ప ప్రేమికుడే కాకుండా ప్రథమ కార్యదర్శి కూడా.
ఛాన్జీ ఎప్పుడూ బాబా సేవలో తలమునకలై వుండేవాడు.
అంతేకాకుండా చాన్జీకి గొప్ప మతిమరుపు ఉండేది.
కొన్నిసార్లు బాబా చెప్పిన విషయాలు, బాబా ఇచ్చిన ఆదేశాలు కూడా
మరిచిపోతుండేవాడు అని బాబా గుర్తు చేశారు.
ఇంతమందికి దర్శనం ఆలింగనం ఇస్తూ కూడా
సమావేశం జరుగుతున్న పందిరి ప్రాంగణమంతా బాబా కలియచూస్తున్నారు.
సాయిబ్ ఆస్మీ అనే ప్రేమికుడు రంజూ అబ్దుల్లా ప్రక్కన కూర్చుని

బాబా ప్రేమలో మునిగి తేలుతూ అరమోడ్పు కనులతో నిద్రతో తూగుతున్నాడు.
ఇది గమనించిన బాబా రమ్జూని ఉద్దేశించి
నీ ప్రక్కన ఏం జరుగుతోందని ప్రశ్నించారు. రంజూ అప్పటికే
సాయిబ్ ఆస్మీ పరిస్థితి గమనించాడు.
ఆ తర్వాత, బాబా మాట్లాడుతూ, స్త్రీలు దర్శనం చేసుకుంటున్న సమయంలో
అవసరమయితే పురుషులు ఓ 15 నిముషాలు విశ్రాంతి తీసుకుని రమ్మనమన్నారు.
తన దర్శనార్థం వచ్చిన స్త్రీలందరికి బాబా తన రెండు చేతులూ జోడించారు.
కొందరికి తన నామస్మరణ చేయమని ఆదేశించారు.
కొంతమంది పురుషులు వారి శిరస్సును బాబా పాదాలపై ఉంచారు.
బాబా పాదాలకు కారు ప్రమాదంలో గాయాలయ్యాయి.
ఆ విషయాన్ని గమనిస్తూనే సహవాసీలు అవతారుని పాదాలకు నమస్కరిస్తున్నారు.
ఈ సమయంలో బాబా కొందరి వీపుపై ప్రేమగా తట్టారు.
మరికొందరి ముఖాలను, తలను నిమురుతూ, కొందరి భుజాలను ముద్దాడారు.
స్త్రీలు తమ దర్శన సమయంలో ఎక్కువ సమయం తీసుకుంటున్నారని ఈర్ష్య పడవద్దు.
ఇది ప్రత్యేకంగా స్త్రీల సహవాస్. మీరు కేవలం వారికి తోడుగా వచ్చారని,
బాబా పురుషుల్ని ఉద్దేశించి నవ్వుతూ అన్నారు. వారికి కేటాయించినంత సమయం
మీకు ఇవ్వడం కుదరదు అన్నారు. మీ దర్శన కార్యక్రమాన్ని చాలా త్వరగా పూర్తి
చేస్తానన్నారు. మీకు ఓ ఆలింగనమో లేదా మీ వీపుపై ప్రేమగా నిమరడమో చేస్తానంతే
అన్నారు. ఆ పిదప బాబా కాసేపు కాళ్ళు జాడించి విశ్రాంతి తీసుకున్నారు.
శ్రీపతి సహాయ్ అనే ప్రేమికుడిని ఉద్దేశించి నా కోసం ఏమైనా మందు తీసుకొచ్చావా?
ఈ దర్శన కార్యక్రమం నాకు చాలా అలసట తెప్పిస్తోందన్నారు.
శ్రీపతి సహాయ్ సమాధానంగా, బాబా నీ అలసట వుంది చూశావూ,
అన్నింటి మాదిరిగానే అది శాశ్వతమైంది. ఐనప్పటికీ నేనిచ్చే ఈ మందు వల్ల
నీకు అలసట తీరుతుందన్నాడు.
డెహ్రాడూన్ నుండి వచ్చిన ప్రకాశ్‌వతి శర్మ ఆ ప్రాంతం నుండి వచ్చిన స్త్రీలను
బాబాకు పరిచయం చేసింది. అలాగే డెహ్రాడూన్‌కు బాబా విచ్చేయవలసిందిగా
మరోమారు బాబాను ఆహ్వానించింది. దాంతో ఆమెతో వున్న ఇతర స్త్రీలు కూడా
బాబాను తప్పక డెహ్రాడూన్ రావాలని ఒత్తిడి చేశారు. ఐతే బాబా ఈ విషయమై
సూటిగా ఏమీ చెప్పలేదు. ధైర్యంగా వుండండి. నిరంతరం నా నామస్మరణ చేయండి,
అని మాత్రం సూచించారు. స్త్రీల దర్శనం దాదాపు ముగిసింది.

**-సశేషం**



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

*(గత సంచిక తరువాయి)*

కాసేపటికి రుస్తుం వచ్చాడు నాసిక్ నుంచి.
సినిమాహాలు గురించి చెప్పాడు.
ఆ రాత్రికి కె.జె. దస్తూర్ వచ్చాడు.
మర్నాడు అంటే జనవరి ఆరవ తేదీ రాత్రి ఛాన్జీ బొంబాయికి బయలు దేరాడు.
పర్షియా యాత్రకి పాస్‌పోర్టు, వీసా వగైరా రెడీ చేయమని ప్రభువు ఆజ్ఞాపించారు.
ఆయనకి పుదుమ్‌జీ అన్ని విధాలా సాయపడుతున్నాడు.
శుక్రవారం తొమ్మిదవ తేదీన బాబావారు నాసిక్ వెళ్ళారు.
మర్నాడు రాత్రికి మండలివారు నాసిక్ చేరారు.
ఛాన్జీ గారు కూడా వచ్చారు. కొంతమంది కొల్హాపూర్ పెద్దలు ప్రభువుని దర్శించారు.
వీళ్ళలో ఒకాయన బంధువు హత్య కేసులో ఇరుక్కొన్నాడు. ఉరిశిక్ష పడింది.
ఈ వైనం చెప్పాడాయన. బాబావారు సాంతం విన్నాక వో సలహా యిచ్చారు.
కొల్హా పూర్ కోర్టు తీర్పుని ఛాలెంజ్ చేయమన్నారు.
ప్రైవీ కౌన్సిల్‌కి వెళ్ళండి అన్నారు. ప్రైవీ కౌన్సిల్ కి అంటే లండన్‌కి వెళ్ళాలి.
బోల్డెంత డబ్బు ఖర్చు అవుతుంది. ఆ సంగతే చెప్పాడా కొల్హాపూర్ పెద్ద మనిషి.
ఇది నా వల్ల కాదు బాబా! నాకంత స్తోమత లేదు అని విన్నవించాడు.
ఇతనేమి పేదవాడు కాదు.
సంపన్నుడే మరి ఎందుకు అబద్ధం చెప్పేడో పరమాత్మకే తెలియాలి.
అతని మాటని కొట్టేశారు బాబా. ప్రైవీ కౌన్సిల్‌కి నువ్వు వెడితే,
నా అభయహస్తం నీ వెనకే వుంటుంది. అంతరంగికంగా లభిస్తుంది సాయం
అని శెలవిచ్చారు. కానీ అతను బాబావారి సలహా పట్టించుకోలేదు.
ఇది రెండో తప్పు. మొదటి తప్పు డబ్బు లేదని అబద్ధం చెప్పడం.
బాబావారి మాటని వినకపోయినా, అబద్ధం చెప్పిన ఫలితం ఎలా వుంటుందో
పాఠకులకి తెలుసు. పాపం ఆ కొల్హాపూరుడికి తెలియలేదు. ఫలితం,
అతని బంధువుకి ఉరి శిక్ష ఖాయమైంది. మృత్యువతన్ని కబళించింది.

జనవరి 13వ తేదీ శుక్రవారం నాడు ఈ సంగతిని బాబావారికి విన్నవించారు. అతగాడు నిర్దోషి అయికూడా ఉరి తీయబడి వుంటే హత్యకు సంబంధించిన సంస్కారాల నుంచి విముక్తుడు అవుతాడన్నారు. నిజంగా అతగాడు చంపి వుంటే ఆ సంస్కారాల ఫలితాన్ని అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. **ఉరి తీయబడిన వ్యక్తికీ, ఉరి పోసుకొన్న వ్యక్తికీ తేడా వుందన్నారు.**

కోర్టు ఉత్తర్వుల మేరకి ఉరి తీయబడిన వ్యక్తి, సమాధి స్థితికి వెడతాడు.
ఇది ఆధ్యాత్మిక రంగంలో ప్రస్తావించే సమాధి స్థితి కాదు.
ఈ రెండూ వేరు వేరు. ఉరి తీసినప్పుడు వెళ్ళే సమాధి స్థితి ఎక్కువ సేపు వుండదు.
ఉరితాడు మెడకి బిగుసు కొంటూంటే ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు ఆగిపోతాయి.
ప్రాణం పోతుంది. కాసేపు సమాధిలో పడతాడు.
ఆ స్థితిని దాటుతూనే ఆ వ్యక్తి సంస్కారాలని బట్టి కొత్త జన్మ వుంటుంది.
మరి ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకొనేవారి సంగతికి వస్తే,
ప్రాణం పోగానే వాళ్ళు సమాధి స్థితికి వెడతారు కాసేపు.
ఆ స్థితి అయిపోయాక ఆత్మ, స్థూల యాతనా ప్రపంచం మధ్య
వ్రేలాడుతుంది చాలా కాలం. భౌతిక శరీరం ఎప్పటికో కానీ పొందదు.
ఎంతకాలం? చాలా కాలం!! ఏళ్ళు, పూళ్ళూ పడుతుంది.
అప్పటి వరకూ దెయ్యమై తిరుగుతూ వుంటాడు అని,
ఆత్మహత్య అనర్ధాలని బాబా వారు వివరించారు.
ఈ మధ్య బాబావారు స్త్రీ మండలితో ఎక్కువగా వుంటున్నారు.
నా కష్టాలన్ని మీ వల్లనే అన్నారు వో రోజున.
స్త్రీ మండలి అంటే నాకెంతో ప్రేమ.
ఇదే నా సమస్యలకి మూలం అన్నారు.
స్త్రీ మండలి షాక్ తిన్నారు. మెహెరా, నాజా, ఖోర్షేద్ తల్లడిల్లిపోయారు.
వెంటనే మనసులో మాట చెప్పారు.
మా పేరు చెప్పి ఇబ్బంది పడటమా బాబా అని వేడుకొన్నారు.
"అంటే, మీకు నా ప్రేమ అవసరం లేదని అంటారా? అని బాబా ఎదురు ప్రశ్నించారు.
స్త్రీ మండలికి నోట మాట రాలేదు.
నీ ప్రేమ వద్దని అంటామా ప్రభు!
ఎప్పటికీ అనం.
మేము చెప్తునదల్లా మా పేరు చెప్పి మీరు కష్ట పడకూడదు
అంతే! అని ముక్తకంఠంతో అన్నారు.
మెహెరీశుడు చిరుదరహాసం చేశారు.

తాము అందరికీ ప్రియతముడిని అన్నారు.
తామెరిని ప్రేమిస్తారో వారందరి కోసం కొట్టుకు పోతామన్నారు.
ప్రేమికుడు ప్రియతముని కోసం వ్యాకులత పడతాడు.
కానీ అంతకు మరింతగా ప్రియతముడు తన ప్రేమికుని కోసం వ్యాకులత పడతాడు.
ఇది వూహకి అందనిది.
నేను అందరికీ ప్రియతముడని కదా అందుకనే కష్టాల కడలి నాది.
అసౌకర్యాల పుట్ట నాది. ఆవేదన మనస్తాపం నా సొత్తు.
ప్రశాంతి అంటూ వుండదు నాకు. ఇది నా అదృష్టం.
ఇదే నా ఖర్మ అని బాబావారు నవ్వూతూ చెప్పారు.
వో హిందీ పాట పాడమన్నారు పల్లవిని గుర్తు చేశారు.
అడవిలో కూస్తోంది కోయిల.
వదలి వెళ్ళాడు ప్రియతముడు.
బాల్యంలోనే మమల్ని. ఇదీ పల్లవి.
స్త్రీ మండలి మధురంగా పాడారా పాటని.
వో రోజున గుల్మాయి వచ్చింది నాసిక్‌కి.
మెహెరాతో వుండి పోగలవా అని బాబా వారు అడిగారామెని.
మెహెరా నా రాధ అందుకనే నువ్వు మెహెరాతోనే వుండాలి ఎప్పటికీ.
వీలవుతుందా? నీకు అని ప్రశ్నించారు. ఆ తల్లి తన అశక్తతని వ్యక్తం చేసింది.
నావల్ల కాదన్నది. సూనామాసీని అడిగారు.
నీవేమంటావ్? నీవు మెహెరాతో వుండగలవా? అని అడిగారు.
తప్పకుండా అందావిడ. ప్రభువు సంతోషించారు.
అప్పట్లో స్త్రీ మండలి విడిగా వుండేవారు.
సాదా నూలు చీరలు కట్టేవారు. పొడుగాటి చేతుల జాకెట్టు వేసుకొనేవారు.
ఇది ప్రభువాజ్ఞ. జుట్టు కనబడకుండా తలపై పెద్ద పొడవాటి రుమాలుని
వేసుకోమన్నారు. ఇటువంటి గుడ్డని స్కార్ఫ్ అంటారు. అడంబరాలకి పోవద్దు.
సాదాసీదాగా వుండండి అన్నది ప్రభువాజ్ఞ. స్త్రీ మండలి అలానే వుంటున్నారు.
వో రోజున బాబావారు వాళ్ళ ట్రంకు పెట్టెలు తీసి చూశారు.
సోనామాసి పెట్టెలో ఎంబ్రాయిడరీ చేసిన చీరలు కనిపించాయి.
బొంబాయి నుంచి వస్తూ తెచ్చుకున్నానంది ఆమె.
నాకు చక్కటి చీరలు యిష్టం బాబా అన్నది.
బాబా వారేమీ అనలేదు కానీ, ఆ చీరల్ని ఆమె కూతురు ఖొర్షేద్‌కి యిచ్చారు.
కొద్ది రోజులు పోయాక, ఖొర్షెద్‌ని పిలిచి అమ్మ చీరలన్నీ నాకిచ్చేయమన్నారు.

ప్రభువు చెప్పినట్లే చేసిందామె. ఇలా తల్లీకూతుళ్లకి కొత్త పాఠం నేర్పారు.
అప్పట్లో, తలాతీ కుటుంబం, రమ్జూ కుటుంబం నాసిక్‌లో వుంటున్నారు.
రమ్జూ చెల్లెలు అమీనా, ఆమె భర్త అబ్దుల్లా జాఫర్ కూడా
రమ్జూతోనే వుంటున్నారు. అలానే, అతని మరదలు,
అంటే భార్య ఖతీజా చెల్లెలు, హజాకూడా వీళ్ల దగ్గరే వుంటున్నది.
ఇలానే ఫ్రీనీ, ఆమె భర్త రుస్తుం, తల్లి దౌలతామాయి కూడా నాసిక్ వాసులే ఇప్పుడు.
వీరి పేరు చెప్పి, స్త్రీ మండలికి ఎంతో కాలక్షేపం జరుగుతోంది.
జనవరి 13వ తేదీ గురువారం నాడు మెహెర్ ఫిలిమ్ కంపెనీని లాంఛనంగా
ప్రారంభించారు. ఈ కంపెనీ స్థాపకుడు మరెవరోకాదు మన రుస్తుం గారే.
సినిమాలు తీయాలని వుంది అన్నాడు.
ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చాలా అట్టహాసంగా చేశాడు.
సంగీత విభావరి ఆనాటి ప్రత్యేకత.
రెండు రోజుల తర్వాత బాబావారు బొంబాయికి బయలుదేరారు.
రుస్తుం, నావల్, కాలేమామ బాబావారితో కారు ఎక్కారు.
చాన్జీ గారు జాఫర్ మాత్రం రైల్లో బయలుదేరారు.
భక్తజనకోటి బాబావారికి సాదరంగా స్వాగతం పలికారు.
ప్రభువు ఆశీస్సులు తీసుకొన్నారు.
జిజ్ఞాసువులు చాలా మంది ప్రభువుని దర్శించి తరించారు.
జనవరి 17న పెసూ వచ్చాడు.
చాలాకాలమయింది బాబా మిమ్మల్ని చూసి అంటూ కంట తడి పెట్టాడు.
ప్రభువు అతని వెన్నుతట్టారు ఏది ఏమయినా సరే నేను వచ్చేస్తాను బాబా.
మండలిలో నాకు మళ్ళీ కాస్తంత చోటియ్యమని ప్రార్థించాడు.
ప్రభువు చిరునవ్వు నవ్వాడు. రెండేళ్ళ క్రిందట బాబావారు కాశ్మీర్‌లో వున్నప్పుడు
కైఖుస్రూ మాసాని చుట్టాలు ఎత్తుకుపోయిన సంగతి పాఠకులకి గుర్తుంది కదా.
అతగాడిని బొంబాయిలో అతని యింటిలోనే దాచి పెట్టారు,
అతని బంధువులు. యావదాస్థిని వ్రాసి యిమ్మంటె, అతను ఎదురు చెప్పలేదు.
ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టాడు.
వాళ్ళు ఏంచేసేరంటే, ఆస్తిని ఓ ట్రస్టు పేర రిజిష్టరు చేయించారు.
ఆప్పటి చట్టాల ప్రకారం ఒక ఏడాది ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే,
ట్రస్టుకి ఢోకా వుండదు.
ఇదే జరిగింది మాసా ట్రస్టు విషయంలో కూడా.
ఏడాదిపాటు అతడిని కదలకుండా నిర్బందించింది ఎందుకయినా మంచిది అనేనట.

ట్రస్టుకి అభ్యంతరాలు పన్నెండు నెలలు గడిచినా రాలేదు.
హమ్మయ్య, ఇహ ఫరవాలేదు, మాసాని వదిలిపెట్టినా మనకి ఇబ్బంది వుండదు అనిపించింది. వెంటనే ఆ రాబందులు, అతన్ని బంధవిముక్తుడిని చేశారు.
ఈ కబురు అందగానే భార్య, సోనా మాసి, కూతురు ఖోర్షేద్ హుటాహుటిన బొంబాయి వచ్చి, అతడిని నాసిక్‌కి తీసుకువచ్చారు.
గాలీ, వెలుతురికి దూరంగా ఒంటరిగా వున్నాడేమో కైఖ్రూ ఆరోగ్యం దెబ్బతింది.
డాక్టర్లు న్యూమోనియా అని మందులు యిచ్చారు.
మందులు వేళకి వేసే పని పీలామాయికి అప్పగించారు బాబా.
ఇదంతా 1930 అంటే, గత సంవత్సరపు కథ.
ప్రస్తుతానికి వస్తే, బాబావారు బొంబాయి నుంచి 17వ తేదీన తిరుగు ప్రయాణమయ్యారు.
రాత్రి 10 గంటలకి బయలుదేరిన రైలు తెల్లవారుఝామున రెండు గంటలకి నాసిక్ చేరింది. స్టేషన్ నుంచి బాబావారు ఎకాయెకి మాసా ఇంటికి వెళ్ళారు.
మాసా పడుకున్న గదిని ఆనుకొని వరండా వుంది.
ఆ వరండాలోనే బాబావారు నడుం వాల్చారు.
కానీ నిద్రపోతే వొట్టు.
ప్రతి అరగంటకో, గంటకో వో సారి మాసా దగ్గరకి వెళ్ళి తల నిమురుతూ ధైర్యం నూరి పోసేరు.
నేనున్నాగా నీతో, భయపడకు అన్నారు.
తమ నామస్మరణ చేయమన్నారు.
తెల్లవారుతూనే బాబావారు తల్లీ కూతుళ్ళని పిలిచారు.
ఖుర్షేద్‌ని భక్తి పాట పాడమన్నారు.
మాసా గది ప్రక్కనే బాబావారు కూర్చొన్నారు.
ఖుర్షెద్ పాట మాసాకి వినిపిస్తోంది.
కూతురు అవతారుని ముందు కూర్చుని భక్తిగా దేముడి పాట పాడుతోంది.
ఏమి అదృష్టం నా కుతురుకి అని మాసా సంబరపడ్డాడు.
ఆ ఆనందంలో మహాదనందంగా మెహెర్ నామస్మరణ చేస్తూ మధ్యాహ్నం వొంటి గంటకి ఆఖరి శ్వాస విడిచాడు. మండలివారి కెవరికీ దొరకని అదృష్టంకై ఖుస్రు మాసాకి దొరికింది.
ఎవరి ఆఖరి క్షణాల్లోను ప్రభువు దగ్గరవున్న దాఖలా లేదు.
ఇప్పటి వరకు నేను నీతో వుంటాను అన్నారు.
చివరి ఘడియ వరకూ అలానే వెన్నంటి వున్నారు.

ఐదు పదులు నిండిన మాసాని తమలో ఐక్యం చేసుకొన్నారు.
19వ తేదీ సోమవారం దియోలాలిలో
జొరాష్ట్రియన్ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు జరిగాయి.
ఈ వూరు నాసిక్ ప్రక్కనే. సుమారు నాలుగు మైళ్ళ దూరం అంతే.
మండలివారు వో నలుగురు అంత్యక్రియలకి హాజరయ్యారు తమ మిత్రుడికి కన్నీటి వీడ్కోలు చెప్పారు. 18న నవసారీ నుంచి సోరాబ్జీ వచ్చాడు.
వెంట జంషెడ్ దేశాయ్‌ని తీసుకువచ్చాడు.
ఉభయులు ప్రభుని దర్శించారు.
మనసులో మాట చెప్పారు. ధర్మ సందేహాలు తీర్చుకొన్నారు.
మర్నాడు నవసారీ దారిబట్టారు. జనవరి 26న సరోష్ వో
చిన్న విమానాన్ని అద్దెకు తీసుకొన్నాడు.
దియోలాలీలో దిగాడు. ప్రభువుని విమానంలో త్రిప్పాలని ఉబలాట పడ్డాడు.
మెహెరీశుడు అతని కోర్కెని కాదనలేదు.
బెహ్రాం, మరో ఆరుగురు కూడా ప్రభువుతో కాసేపు విమాన విహారం చేశారు.
ఇదే బాబావారి మొట్టమొదటి విమానయాత్ర.
నాసిక్ గోదావరి గట్టున వో పాత గుడి వుంది.
వో డెబ్బయి ఏళ్ళ పండు ముదుసలి నివాసం ఆ గుడి.
ఏ వూరి వాడో ఎప్పుడు వచ్చాడో ఎవరికీ తెలీదు సరికదా చింపిరి జుట్టు,
చిరిగిన ధోవతిలో ఫక్తు బిచ్చగాడిలా వుండేవాడు.
అయ్యో పాపం అనిపించేది చూసేవాళ్ళకి.
స్థానికులు అతడిని “బాబా” అని పిలిచేవారు.
బాబా అంటే తండ్రి అని అర్థం.
గుడిలో ఓ మూలకి వొదిగి కూర్చొన్న
ఈ ముసలి అసమాన్యుడని బాబా వారు చెప్పారు,
చూడటానికి యాచకుడిలా వున్నా అతని ముందు యిక్కడి వాళ్ళు యాచకులే అన్నారు.
ఈ నాసిక్ నగరానికి ఆధ్యాత్మిక ప్రతినిధి ఐదవ భూమికలో వున్న వలి,
ఈ వృద్ధుడు అని అన్నారు. అతడి దగ్గరకి తరచు వెళ్ళమని కాకాబారియాకి చెప్పారు.
ఫిబ్రవరి 9వ తేదీన ఫెర్రంబాక్స్‌వాలా వచ్చాడు.
బాబావారిని ఆతను బొంబాయిలో చాలాసార్లు దర్శించాడు.
సాకోరి వెళ్ళి ఉపాసనీ మహారాజ్‌ని సేవించాడు.
నౌరోజీ దాదా ఛాన్జీ యింట బాబావారు దిగినప్పుడు అక్కడ హాజరయ్యేవాడు.
ప్రభువు దగ్గరే వుండిపోవాలన్నది అతని కోర్కె.

అది ఇప్పటికి నెరవేరింది.
సరే ఖాళీగా వుండటం దేనికి సరోష్ మోటర్ వర్క్స్‌లో
పని చేయి అని ప్రభువు ఆదేశించాడు. ఫెర్రం సరేనన్నాడు.
టైపిస్ట్‌గా కొత్త కొలువు మొదలు పెట్టాడు.
ప్రభువు ఉత్తరాలు ఎన్నో టైప్ చేసే అదృష్టం యితగాడినే వరించింది.
భావూజీ హిందిలో వ్రాసిన మెహెర్ ప్రభుచరిత్రని ఇంగ్లీషులోకి తర్జుమా చేసిన
మాహానుభావుడు ఫెర్రం గారే.
ఇతగాడికి స్కూలుకు వెళ్ళాలంటే మనస్కరించేది కాదు.
బండెడు పుస్తకాలు వేసుకొని రోజూ కాళ్ళీడ్చుకొంటూ ఎవరు వెడతారు.
ఇంటికి వస్తూనే హోమ్ వర్క్
ఎవరు చేస్తారు అని స్కూలుకి ఎలా ఎగగొట్టాలా అని
బుర్రకి పని చెప్పేవాడట రోజూ. ఓ సారి, ఉపాసనీ మహారాజ్‌తో ఈ మాటే చెప్తూ,
నాకు యింకో జన్మ వద్దు. మళ్ళీ స్కూలుకి వెళ్ళమంటారు అన్నాడుట.
మహారాజ్ పకపకా నవ్వాడు. నీ యిష్టం నీ మాట కాదంటానా అంటూ,
నీకు జన్మరాహిత్యం ప్రసాదిస్తున్నానన్నారు.
ఇంకో జన్మ వుండదు అంటే
ఇహ స్కూలు బెడద వుండదోచ్ అని ఫెర్రం గారు భూజాలు ఎగుర వేశాడుట.
ఈ మాటే మెహరీశుడుకి ఫెర్రం గారు విన్నవించాడు.
మరి నాకు ఇంకో జన్మ వుంటుందా అని దీనంగా ప్రశ్నించాడు.
నీకెందుకు ఆ భయం అని ఎదురు ప్రశ్న వేశారు మెహెరుడు.
మహారాజ్ మాట నేనిలబెడతాను.
బెంగ పెట్టుకోకు అన్నారు.
ఇంకో జన్మ ఎందుకు వద్దు అని అడిగారు.

-సశేషం

# మెహెరాబాద్ సహవాస్

**ప్రతి నెలా మెహెర్‌బాబా సంచికలో ప్రచురితమవుతున్న ధారావాహిక సీరియల్, హిందీ-మరాఠీ ప్రేమికులతో మెహెరాబాద్ సహవాస్ సీరియల్‌ను తప్పక చదవండి!! చదివించండి.!!**

**అవతారుని దివ్య సంభాషణా సారమే మెహెరాబాద్ సహవాస్...**

**-ఎడిటర్**

# మెహెర్ సుప్రభాతం

ఐదు దశాబ్దాల క్రితమే "మెహెర్ సుప్రభాతము" రచించి మెహెర్‌స్థాన్, కొవ్వూరు తరఫున శ్రీ శివుడు శివరావు గారు ప్రచురించారు. ఈ ప్రచురణకు సంబంధించి చాలా తక్కువమందికి తగిన సమాచారం వుందన్న ఉద్దేశ్యంతో, ఆనాటి ప్రచురణకర్త సూచనతో సహా మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేకంగా అందజేస్తున్నాం. అలాగే, మార్చి, 2019 సంచికలో వీరు ప్రచురించిన అష్టోత్తర శతనామావళిని ప్రచురించనున్నాం. దయచేసి స్పందించగలరు. **–ఎడిటర్**

**ప్రచురణకర్త సూచన**

"మెహెర్ సుప్రభాతము" అను ప్రచురణ మెహెర్‌స్థాన్ నుండి వెలువడనున్నదని తెల్పుటకు సంతసించుచున్నాము. స్థానిక ఆంధ్రగీర్వాణ విద్యాపీఠములో పండితులును, కవి పండిత ప్రకాండులును అయిన శ్రీ రావూరి వెంకటేశ్వర్లు గారు దీనిని రచించిరి. శ్రీ వెంకటేశ్వర సుప్రభాతము వలెనే ఈ ప్రార్థన గ్రంధము బాబా ప్రేమికులకు పయోగకరముగా నుండును. బాబావారి అనుగ్రహ భాగ్యము వలన ఈ ప్రచురణ వెలువరించుటకు సమర్థులుమైతిమి. తణుకు తాలూకా కాపవరం గ్రామస్తులు శ్రీ క్రొవ్విడి కేశవ రావు గారి సహాయ సంపత్తులు ఇందుకు దోహదమొనర్చినవి. భగవంతుని లీలా అద్భుతములు. మెహెర్‌స్థాన్‌లో జరిగెడి బాబా కార్యక్రమముతో తాము ఐక్యభావము పొందగోరుచున్నామని శ్రీ క్రొవ్విడి కేశవరావు గారు, శ్రీ గూటూరి కొండలరావు నాయుడు గారు తమ యభిలాషను తెలియపర్చిరి. మెహెర్‌స్థాన్ వ్యవస్థను కొనసాగించెడి వ్యయప్రయాస బారము వహించెడి అదృష్టము కోడూరి కుటుంబము వారికి కలిగినప్పటికి ప్రేమాస్పదులైన బాబావారి అనుగ్రహ భాగ్యము వలన ఈ ప్రచురణ వెలువరింప గలితిమి. ఇందులకు శ్రీ కోడూరి కేశవరావు గారి సహాయ సంపత్తులు మాకు లభ్యమయ్యెను. శ్రీ గోటూరి కొండలరావు నాయుడు గారి సహాయ భాగ్యముతో మే నెలాఖరుకు మరియొక ప్రచురణ వెలువరింపబడును. ప్రతి గృహము నుండియు ఈ ప్రార్థన ప్రతిధ్వనించుచు ప్రతివారి హృదయముల నాక్రమించి బాబావారి నోట వెలువడు ఏకైక శబ్దగ్రహణకు సంసిద్ధ మొనర్చి అవతార్ మెహెర్‌బాబా ప్రబోధము బహుళ ప్రచార మొందుగాక. ఈ గ్రంథకర్త శ్రీ రావూరి వెంకటేశ్వర్లు గారికిని, మెహెర్‌స్థాను నుండి ఈ ప్రచురణ వెలువరించుటకు సమ్మతించినందులకు శ్రీ కోడూరి ప్రసాదు, యం.ఏ.గారికి తమ సహాయ సంపత్తుల నొసంగినందులకు శ్రీ క్రొవ్విడి కేశవరావు గారికిని మా కృతజ్ఞత తెల్పుకొనుచున్నాము.

**శివుడు శివరావు. ఫిబ్రవరి 1970**

# మెహెర్ సుప్రభాతం

శ్రీ బాబజానుకృత చుంబనమాత్రధూత
త్వత్ప్రాకృతస్థితిరివప్రవలాయమానా
రాత్రిర్గతాన్ద్యసి తరుక్రృతి విభాతి
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** శ్రీ బాబాజాన్ అను సదగ్గుర్విణి చుంబనము వలన తొలంగిన నీ ప్రాకృతస్థితివలె రాత్రి గడిచినది ప్రేమావతార! మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

దివ్య ప్రభావ పరిప్సల్ల సమప్రచార!
త్వత్ప్రేమరోచిరివ పూర్వదిరప్రభూతా
ప్రాభాతకాంతిరఖిలంచ పునాతివిశ్వం
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** దివ్య ప్రభావముచే విరిసిన సమమైన ప్రచారము గల ప్రేమావతార! ఓ మెహెరుబాబా? తూరుపు దేశంబునబుట్టిన ప్రభాతకాంతి నీ ప్రేమ కాంతి వలె సకల విశ్వమును బవిత్రము చేయుచున్నది. నీకు సుప్రభాతము.

కారుణ్య కందళిత దివ్యత రానురాగం
భావత్క మద్య జగతా ముపకారకం సత్
వ్యాప్నోతి భానుకర సంఘ ఇవ ప్రభోమే
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభాతమ్

**తాత్పర్యం॥** ఓ ప్రేమావతార! మెహెరుబాబా! సూర్య కిరణ సంఘము కారుణ్య కందళితమైన నీయనురాగము జగతికుపకార కరమగుచు వ్యాపించుచున్నది. నీకు సుప్రభాతము.

దేవ! త్వదీయ సకలావని మిత్రభావ
ముద్దీపయన్న భజతాన్దితపుత్త ఏష:
మిత్రత్వ మాంతర సరోజని తాంతమిత్ర
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** ఓ ప్రేమావతార మెహెరుబాబా నీ సకల దేశ మిత్ర ధర్మమునుద్దీపింప జేయుచు ఈ సూర్యుడు మిత్రత్వము నందెను. హృదతాపద్మములకు నిత్య మిత్రుడా నీకు సుప్రభాతము.

సర్వజ్ఞ! సర్వగత! సర్వమయ ప్రభావ!
ప్రజ్ఞా విశేష పరిభూత సమస్తదోష!
సర్వం జగద్వికసితం తవబోధనేన
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభాతమ్

**తాత్పర్యం॥** ఓ సర్వజ్ఞుడా! సర్వగతుండా! సర్వమయ ప్రభావ! ప్రజ్ఞా విశేషముచే నిరాకరింపబడిన సకల దోషములు కలవాడ ! ఓ ప్రేమావతార మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

ధర్మ ప్రచార! కుహనా కలనా క్రియాణాం
విధ్వంసక ప్రణయదీప్తి విరాజమాన
చైతన్య మద్య జగతా ముదితం ప్రభూతమ్
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** కపటక్రియలను నాశనము చేయువాడా.. ప్రేమ కాంతిచే ప్రకాశించువాడా! ధర్మ ప్రచారముంజేయువాడా ఇపుడు జగత్తుకు చైతన్యముదయించినది. ఓ ప్రేమావతార! మెహెరు బాబా ! నీకు సుప్రభాతము.

స్వామిన్ భవన్మృదుల భవ్యసుచిత్తపద్మ
మారంద బిందులహరీప్లుత బుద్బుదం వా
ఉద్దీపతీరే జగదివం చపునాతి భాను:
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** స్వామీ! నీ మృదులమైన చిత్త పద్మమందు మకరంద ప్రవాహము నందు బుడగవలె ప్రకాశించుచు సూర్యుడు జగత్తును పవిత్రము చేయుచున్నాడు. ఓ ప్రేమావాతార! మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

మందానిలా: సరసిజాత ముఖ ప్రసూతా:
మారంద బిందు పరిషిక్తగతి ప్రభావా:
త్వత్ప్రేమ వీక్షణ తతీరివ వ్యాప్నువన్తి, ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభాతమ్

**తాత్పర్యం॥** పద్మ ముఖముల నుండి పుట్టినవి, మకరంద బిందువులతో తడిసినవియు నగు మందానిలములు నీ ప్రేమ వీక్షణములవలె నంతట వ్యాపించుచున్నవి.

స్వామిన్ ప్రభాత మిహనీరవ మచ్ఛరోచి:
పీయుష లిప్త మఘహాంతవ మౌన సముద్రామ్
ఆలంపతే పరమ పావన జన్మ సిద్ధ
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** ఇప్పుడు నీరవమైన ప్రభాతము స్వచ్ఛకాంతియను సమృతముచే పులుమబడినదై పాపము దొలంచు నీ మౌనముద్ర నాలంబము జేసికొనుచున్న ఓ ప్రేమావతార! మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

భాను: ప్రభాత సమయే ద్యవ వారుణాభ:
పర్యుత్సుకీ భవతి యుష్మదుదార చిత్తమ్
దృష్ట్వాత్మ దీప్తి భరితం జగతాంచ మిత్రం
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్.

**తాత్పర్యం॥** ఇపుడు లేత ఎఱుపుతో ప్రకాశించు సూర్యుడు ఆత్మ దీప్తితో నిండిన జగత్తులకు మిత్రమైన నీ యదార్థమైన చిత్తమును జూచి వేడుకపడుచున్నాడు. ఓ ప్రేమావతార! మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

నీరేజ సుందర ముఖ! ప్రకట ప్రబోధ
ముద్రాంక మౌన కలిత ప్రబలాత్మ తత్వ!
సర్వజ్ఞ శేఖర సమస్త విబుద్ధతత్వ!
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభాతమ్

**తాత్పర్యం॥** ప్రభోధ ముద్రాంకమైన మౌనముచే ప్రకాశించు వాడా! ప్రబలమైన ఆత్మతత్త్వము గలవాడా! సర్వజ్ఞ శేఖరా! మేల్కొన్న సమస్త శక్తులు గలవాడా! ఓ ప్రేమావతార ! మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

అద్వైతభావ పరిపుల్ల ముఖారవింద
కారుణ్య కందళితనేత్ర సరోజ యుగ్మ
ప్రేమ ప్రవాహమయమూర్తి విరాజమాన!
ప్రేమావతార! మెహెరో! తవ సుప్రభావతమ్

**తాత్పర్యం॥** అద్వైత భావముచే వికసించిన ముఖపద్మము గలవాడా కారుణ్యముచే విరియు నేత్రపద్మములు గలవాడా. ప్రేమ ప్రవాహ వికారమైన మూర్తితో నొప్పునో ప్రేమావతార! మెహెరుబాబా! నీకు సుప్రభాతము.

గురు పంచక యోగ సమర్ధ మహా
మహిమాయిత భవ్య తనో సుకృతే!
తదతీత మహా ప్రణయ స్ఫురిత
శ్రితకల్పతరో! మెహెరో! విజయ.

అధియోగ రతోన్మద మస్తు వర
ప్రకృతి స్థితి రంజన ధర్మమతే
అతి దీన జనావన శర్మ కృతే!
శ్రితకల్ప తరో! మెహెరో! విజయ.

పరిలుప్త సుధర్మ జగద్భరణే
సద సత్పరి వర్ధన సంస్మరణే
భువిసత్వ మయ ప్రభవ! ప్రణుత
శ్రితకల్పతరో! మెహెరో! విజయ.

అవతార మహానిచ యేద్యమహాన్
కలిసం తరణాయ భవాన్ సుమతే
ప్రభవిష్యసి సత్య మిదం సకలం
శ్రితకల్పతరో! మెహెరో! విజయ.

అతిపుణ్యద గోష్పద తీర్ధతటే
పటు భక్తి నిబద్ధ మెహెర్నిలయే
అనయ స్థితి వర్ధిత భక్తచయ
శ్రితకల్పతరో! మెహెరో! విజయ.

కోడూరి వంశ కలశాంబుధి పూర్ణచంద్రం
శ్రీ కృష్ణరాయ మనఘం గుణరత్నసాంద్రమ్
ఆత్మస్థమ వ్యయ మఖండ మహస్స్వరూపమ్
యోరం జయత్యతుల మస్తు తవ మశ్చతస్మై.

*****

# చాగంటి అఘోరపతి బాబాలో ఐక్యం



శ్రీ చాగంటి అఘోరపతి 2019 జనవరి 7 రాత్రి 11.45 నిముషాలకు అవతారునిలో ఐక్యమయ్యారని విజయనగరం కేంద్ర అధ్యక్షులు శ్రీ కొల్లి రామారావు, ఆయన మిత్రులు శ్రీ సన్యాసి రాజు తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చాగంటి తన చిరకాల ప్రాణమిత్రుడని శ్రీ సివై చింతామణి అన్నారు. తన ప్రియతముడైన మెహెర్‌బాబా సమాధి అయిన పుణ్యదినాన శ్రీ చాగంటి తుదిశ్వాస వదలి శాశ్వతానందం పొందాడని శ్రీ సివై అన్నారు. తన సహచర్యంలోనే చాగంటి బాబా పరిధిలోకి వచ్చారని, వారితో కలిసి శ్రీకాకుళం, విజయనగరం కేంద్ర శాశ్వత భవన నిర్మాణంలో అనేక మధుర జ్ఞాపకాలను ప్రోదిచేసుకున్నామన్నారు. శ్రీ చాగంటి విజయనగర బాబా కేంద్ర శాశ్వత అధ్యక్షులుగా వున్నారని, వారి కుటుంబ సభ్యులకు బాబా ధైర్యం, స్వస్థత ఇవ్వాలని కోరుతున్నట్లు శ్రీ సివై ఒక ప్రకటనలో తెలిపారు.



# బాబాలో ఐక్యం

శ్రీమతి నీరుమతి గులాబ్‌దాస్ పాంచాల్ ఫిబ్రవరి 6, బుధవారం రాత్రి 8.15 నిముషాల సమయంలో అవతారుని నామస్మరణలో బాబాలో ఐక్యమయినట్లు స్థానిక ప్రేమికులు తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని అవతారుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# బాబావారి 125 వ జన్మదిన వేడుకలు

అవతారుని జన్మదిన వేడుకలు బందరులో 2019 ఫిబ్రవరి ఒకటి నుండి ఫిబ్రవరి 25 వరకూ నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం పంపారు. 2. అలాగే, కరీంనగర్ పట్టణంలో 2019 ఫిబ్రవరి 3 నుండి 25 వరకూ బాబా జన్మదిన వేడుకలు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు. 3. ఇల్లంతకుంటలో బాబా జన్మదినవేడుకలు ఫిబ్రవరి 3 నుండి 25 వరకూ వైభవంగా జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# విఆర్‌కె బాబాలో ఐక్యం



బాబా ప్రేమికులు శ్రీ వల్లూరి రామకృష్ణ శాస్త్రి (విఆర్‌కె శాస్త్రి), మల్కాజ్‌గిరి, హైదరాబాద్, స్వల్ప అస్వస్థతతో 31-1-2019 మధ్యాహ్నం 1.17 ని. సమయంలో బాబాలో ఐక్యమయ్యారు. తుదిశ్వాస వదిలే వరకూ బాబా నామస్మరణలో గడిపిన శ్రీ శాస్త్రి గారు ధన్యులు. ఆంధ్రా రెస్టుహౌసు నిర్మాణ సమయంలో శ్రీ వై యస్ రావ్ గారికి చేదోడువాదోడుగా వుంటూ, పలు దినాలు ఆయన మెహెరాబాద్‌లోనే గడిపారని ఆయన సన్నిహిత మిత్రులు తెలిపారు. అవతారుని 50వ అమరతిథి సందర్భంగా స్థానిక బాబా ప్రేమికులు చాలామంది మెహెరాబాద్‌నే వున్నందున శ్రీ శాస్త్రి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు ధైర్యం ఇవ్వాలని మెహెరుడిని వేడుకున్నట్లు మల్కాజ్‌గిరి బాబా కేంద్ర కార్యదర్శి, శ్రీ జగన్నాధరావు, శ్రీ మలకపల్లి పన్నగేశ్వరరావు, శ్రీ చంద్రమోహన్ తదితరులు తెలిపారు.

# అక్కయ్య గారు బాబాలో ఐక్యం



శ్రీ వెత్సా సూర్య శ్యామలరావు గారి భార్య శ్రీమతి వెత్సా మంగతాయారు ఫిబ్రవరి 3న బాబాలో ఐక్యమయినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. శ్రీమతి మంగతాయారు గారిని బాబా ప్రేమికులు అక్కయ్య గారని గౌరవంగా పిలుచుకునేవారు. ఈ దంపతులు ఇద్దరూ బాబా నామ స్మరణలో చివరి నిముషం వరకూ గడిపారని, వీరు యం.బి.జి. శాస్త్రి గారికి సహోద్యోగులని శ్రీ సి.వై చింతామణి తెలిపారు. శ్రీ యంబిజితో కలిసి వీరు అనేక బాబా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. మరోవిశేషం ఏమంటే, తొలుతగా వీరు సత్యసాయి భక్తులు. ఒక సందర్భంలో శ్రీ సత్యసాయి వీరికి తన గదిలోవున్న మెహెర్‌బాబా చిత్రాన్ని చూపించి, మెహెర్‌బాబా సాక్షాత్తూ భగవంతుడు, ఈ యుగావతారుడు, ఇకపై మీరు మెహెర్‌బాబాను అనుసరించండని ఆదేశించినట్లు శ్రీ శ్యామలరావు దంపతులు స్వయంగా పలు బాబా సత్సంగ్ కార్యక్రమాలలో చెప్పేవారని విశాఖపట్నం బాబా ప్రేమికులు శ్రీ టి.డి.యస్. మూర్తి, డా. పి. నికుంజ్, శ్రీ హరిమెహెర్ తదితరులు ఆనాటి వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.



# జయానగర్‌లో

బెంగళూరులోని జయానగర్‌లో శ్రీ ఏ. రాజగోపాల్ గారి ఇంట్లో ఏర్పాటు చేసిన బాబా కేంద్రంలో 2019 జనవరి 20, ఆదివారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ ఏకనామం నిర్వహించినట్లు తెలిపారు. **ఓం పరబ్రహ్మ పరమాత్మ - అవతార్ మెహెర్‌బాబాకి జై అనే ఏకనామం సుమారు 8 గంటలు నిరంతరాయంగా** అద్భుతంగా జరిగిందని, ఆ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ పండుగ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 31న అమరతిథినాడు బాబా కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# గుంటూరు బాబా కేంద్రంలో 10వ ప్రేమిక సహవాస్

ప్రతి రెండవ ఆదివారం గుంటూరు కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సహవాస్ 2019 జనవరి 13న వైభవంగా జరిగినట్లు శ్రీ కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రమారమిన 200 మంది ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన అన్నారు. కార్యక్రమాన్ని సప్తవర్ణపతాకావిష్కరణతో ప్రారంభమైంది. శ్రీ పి. మల్లారెడ్డి, మాజీ యంపిపి, మల్లాయపాలెం సప్తవర్ణపతాకావిష్కరణ చేశారు. పతాక విశిష్టతను శ్రీ కనకయ్య వివరించారు. విశాఖపట్నం నుండి ముఖ్య అతిధులుగా విచ్చేసిన శ్రీ జె. విశ్వనాధం, శ్రీ కె. వెంకట్రావ్ గారు బాబావారి సందేశాలపై ప్రసంగించారు. కార్యక్రమాన్ని శ్రీ రామకృష్ణ మెహెర్, రాజమండ్రి నిర్వహించారు. అనంతరం విచ్చేసిన ప్రేమికులకు జ్ఞాపికలు అందజేయడమైనదని శ్రీ కనకయ్య తెలిపారు.



లండన్ అండర్‌గ్రౌండ్ మెట్రోలో మెహెరుని చిత్రం

## కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో గల బాబా కేంద్రంలో 2019 జనవరి 31న, అవతారుని అమరతిథి రోజున సుమారు 400 మంది ఆనాడు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. మెహెరాబాద్‌లో అమరతిథి కార్యక్రమానికి సుమారు 200 మంది ప్రేమికులు తరలివెళ్ళగా వారిలో అధిక భాగం వాలంటీర్లుగా సేవలందించారు. కాగా, కామారెడ్డి పట్టణంలో అవతారుని జన్మదినోత్సవాల సందర్భంగా, 125 రోజులపాటు తెల్లవారుఝామున 5.30 నుండి 6.30 వరకూ ప్రతిరోజూ నగర సంకీర్తన నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వధువు కావలెను

**Name: Nakka Meher Baba Kumar, Age: 28 years (D.O.B. – 10 Feb 1990),** Height: 5.4, Padmashali, Complexion – Fair, Birth Place – Warangal. Education Details: M.S. Pharm, National Institute of Pharmaceutical Education and Research (NIPER), Mohali, Punjab, Occupation: Senior Research Analyst in Novartis Pharmaceuticals, Hyderabad; Annual Income: 12 Lakhs, Bride should be educated (Minimum Degree), N Srinivasa Rao (Groom's Father) – 9618489121 (Spl. Grade Deputy Collector), N Lakshmi (Groom's Mother) – 9963909421 (Working as teacher in Govt. school), Meher Kuteeram, Opp. BHEL Bus Depot, R.C. Puram,

# అవతారుని వివరణ

# భక్తులు - శిష్యులు



ఓ సందర్భంలో మెహెర్‌బాబా **భక్తులు - శిష్యుల** నడుమ గల వ్యత్యాసాన్ని సూక్ష్మంగా ఇలా వివరించారు.
దయచేసి పరిశీలించండి!!

***

"**నా** భక్తుల సంఖ్య
చాలా ఎక్కువగానే వుంటుంది.
ఐతే, శిష్యుల సంఖ్య
చాలా తక్కువ అని
బాబా అన్నారు.
భక్తుని గురించి మరింత వివరంగా చెబుతూ.. భక్తుడు తాను చేసే పూజలు, భజనలు, భక్తిపైనే అమితమైన ఆసక్తి, అనురక్తి కలిగివుంటాడని బాబా అన్నారు.

***

శిష్యులు అలా కాదు సుమీ అంటూ...
శిష్యులకు ఎప్పుడూ తమ గురువు గారి ఆజ్ఞలను
శిరసావహించడమే తమ ప్రధాన విధిగా వుంటుంది.
గురువు గారి ఆదేశాలను, ఆజ్ఞలను తు.చ తప్పక
అమలు చేయడమంటే చాలా కష్టం.
భక్తులు తమ గురువుని వారే ఎంపిక చేసుకుని, వారికి విధేయులుగా వుంటారు.
**ఐతే, శిష్యుల్ని మాత్రం**
**గురువు గారే ఎంపిక చేసుకుంటాడు.**
**కాబట్టి, ఎవరైనా భక్తులు కావచ్చు...కానీ కొద్దిమంది మాత్రమే శిష్యులవుతారని"**
**బాబా తన సందేశం ముగించారు.**
(ఆన్‌లైన్ - లార్డ్ మెహెర్. పేజి. 671)

# నగర సంకీర్తనలు

**భగవన్నామ స్మరణకు తెల్లవారుఝామున 3 - 5 గంటల నడుమ ఉత్తమం**
**-మెహెర్‌బాబా**



2018 డిశెంబరు 25న ప్రతి ఏటా శ్రీ మలకపల్లి పన్నగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో నగర సంకీర్తన నిర్వహిస్తారు. ఆ రోజున తెల్లవారుఝామున 5 నుండి 6 వరకూ బాబా నామస్మరణతో నగర వీధుల్లో బాబా ప్రేమికులు సంకీర్తన చేస్తారు. గత కొన్నేళ్ళుగా ఈ కార్యక్రమానికి తప్పక హాజరవుతున్న స్థానిక ప్రేమికుడొకనికి, ఈ కార్యక్రమం మరో కొద్ది నిముషాల్లో ముగుస్తుందనగా ఓ తుంటరి ఆలోచన వచ్చింది. ఇలా చాలామందికి కూడా వచ్చి వుండొచ్చు? ఏమా ఆలోచన అంటే? మంచి నిద్రపాడుచేసుకుని ఉదయాన్నే ఈ నగర సంకీర్తన ఏమిటి? బాబా ఇవన్నీ చెప్పారా? అని అనుకున్నాడట ఆ ఆగంతకుడు, తన మనస్సులోనే. అంతే, ఏ జరిగిందనుకున్నారు. నగర సంకీర్తన ముగిసిన తర్వాత, ప్రార్థనలు, ఆరతి పూర్తయ్యాక, కార్యక్రమానికి హాజరైన శ్రీ యం. మల్లిఖార్జునరావు యథాలాపంగా బాబా సందేశాలపై మాట్లాడుతూ...బాబా నగర సంకీర్తనకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పడం ప్రారంభించారు. తెల్లవారుఝామున తన నామస్మరణ చేయడం ఎంతో ముఖ్యం అన్నారని, ఆయన తన ప్రసంగం కొనసాగించారు.

మన మిత్రునికి కళ్ళు తెరిపినపడినట్లైంది.

తన మనస్సులో వచ్చిన ఆలోచనకు జవాబు, క్షణాల్లోనే ఇచ్చావు కదా బాబా అని అనుకున్నాడు. క్షణకాలం తన మనస్సులో వచ్చిన ఆలోచనపట్ల ఇబ్బంది పడ్డానన్నాడు. బాబా!! ఎంత చతురుడివయ్యా అని మనస్సులోనే జైబాబా అని అనుకున్నానన్నాడు.

***

కామారెడ్డి బాబా కేంద్రం ప్రేమికులు బాబా జన్మదినోత్సవాల సందర్భంగా 2019 ఫిబ్రవరి 25 దాకా, వరుసగా 125 రోజులపాటు తెల్లవారుఝామున నగర సంకీర్తన నిర్వహిస్తున్నామని ఇటీవల శ్రీ జొన్నా విజయకుమార్ మా ప్రతినిధితో చెప్పారు. తెలుగునాట ఈ మాదిరిగా బాబా కేంద్రాల ఆధ్వర్యంలో

ప్రతి ఆదివారం నగర సంకీర్తన చేస్తున్నారు. ఇది కొత్త ఏమీ కాదు. హైదరాబాద్‌లోనైతే, ఈ కార్యక్రమం చాలా పటిష్ఠ ప్రణాళికతో యువతరం నిర్వహిస్తోంది. మరో విశేషం ఏమంటే, నగర సంకీర్తన నగరంలో ఏ మారుమూల జరుగుతున్నా వీరు ఠంచనుగా హాజరవుతున్నారు. ఇది విశేషమే.!!

***

ఇది ఇలావుండగా, ఇటీవల నగర సంకీర్తనకు సంబంధించిన అవతారుని సందేశం (రివైజ్డ్ లార్డ్ మెహెర్ పేజి నంబరు 980) మా కంటబడింది. ఆ వివరాలను కూడా మెహెర్‌బాబా పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.. దయచేసి పరిశీలించండి!!

***

బాబా ఒక సందర్భంలో ఒక ప్రేమికుడ్ని తన నామస్మరణ తెల్లవారుఝామున 3 – 5 గంటల నడుమ చేయమని ఆదేశించారు. ఈ విషయమై బాబా వివరణ ఇస్తూ క్లుప్తంగా ఇలా అన్నారు.

***

**"భగవన్నామస్మరణకు తెల్లవారుఝామున**
**3 – 5 గంటల నడుమ సరైన సమయం అని బాబా స్పష్టం చేశారు.**
**ఈ సమయమే ఎందుకట? అంటే, అదొక రహస్యం.**
**సూర్యునికి – మనం చూస్తున్న ఈ యావత్తు విశ్వానికి**
**ఒక అనిర్వచనీయమైన సంబంధం వుంది.**
**భగవన్నామస్మరణతో సూర్య గోళానికి ఆవలగల ప్రాంతానికి చేరుకోవాలి.**
**"తెల్లవారుఝామున 3 – 5 నడుమ,**
**సద్గురువులు ఈ విశ్వానికి – ముందుగా చెప్పిన సూర్య గోళానికి ఆవలగా వున్న ప్రాంతంలో వుండి,**
**తమ భక్తులకు ఆధ్యాత్మిక తోపు ఇస్తారని", బాబా వివరించారు.**

ఏ అవతారకాలంలోనూ ఈ విషయమై ఇంత వివరణ ఇచ్చింది లేదని, అవతార్ మెహెర్‌బాబా ప్రకటించారు.

***

అవతారుడిని పిలిస్తే పలుకుతాడు.
అడిగినదానికి జవాబిస్తాడు.
అనుమానాలు నివృత్తి చేస్తాడు.
లేదంటే తనమానాన మౌనంగా వుంటాడు!!
ఇది మన పెద్దల ఉవాచ!! *

# బాబా ఎడల విశ్వాసం

**-కుప్పిలి సత్యనారాయణ, విశాఖపట్నం**

బాబా తమ ఊరికి వస్తున్నారని, బాబా తన ఇంటి ప్రక్కనేవున్న మేడలో వుంటున్నవారింటికి వస్తున్నారని, తన యింటి ముందున్న వసారా పాడైపోతే బాగుచేయిస్తున్నాడు, ఓ ప్రేమికుడు. ఆతని స్నేహితుడొకరు ఆ దారిని పోతూ.. "ఏమోయి, ఏదో బాగు చేయిస్తున్నట్లున్నావే" అని వాకబు చేస్తాడు.

'మన వూరికి మెహెర్‌బాబా వస్తున్నారుగా', అందుకని వసారా పాడైపోతే... బాగుచేయిస్తున్నానని జవాబిచ్చాడు.

ఐతే, బాబా మీ ఇంటి వసారాలో కూర్చుంటాడా అని అతగాడు హేళనగా నవ్వుతాడు. బాబా తప్పకుండా మా ఇంటికి వస్తారని జవాబిచ్చాడు ఈ ప్రేమికుడు. అందుకే బాగు చేయిస్తున్నానని తిరిగి జవాబిచ్చాడు.

బాబా ఆ ఊరికి వచ్చే రోజు రానే వచ్చింది.

బాబా ఓ పెద్ద కారులో ఆ వీధి గుండా వెళ్ళడం చూశాడతడు.

ఆ తర్వాత వాళ్ళ ప్రక్కింటికి బాబా వస్తే, తాము కూడా బాబాను దర్శించుకునేందుకు అనుమతించమని ప్రక్కింటివారిని కోరాడు. అందుకు ప్రక్కింటావిడ "బాబా గారిక్కడకు వచ్చినపుడు మా యింట్లో వాళ్ళం మాత్రమే దర్శనం చేసుకుంటాము. పైవాళ్ళెవరూ అనుమతించలేమనని ఖరాఖండీగా చెప్పింది. దీంతో ఇతను చాలా బాధపడ్డాడు.

బాబా గొప్పవారి కోసమేనా అని ఈ ప్రేమికుని భార్య అనుకుంటుంది.

ఆ పిదప బాబా ప్రక్కింటికి వెళ్ళి, తిరుగు ప్రయాణంలో కారు ఎక్కుతూ, ఈ ప్రేమికుని యింటి ముందు ఆగి, అతడు బాగుచేయించిన వరండాలో కొద్దిసేపు కూర్చున్నారు. దీంతో ఈ దంపతులు ఎంతగా సంతోషించారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బాబా మీ వసారాలో కూర్చుంటారా అని అడిగినతను కూడా ఇది గమనించి ఆశ్చర్యపోయాడు. ఇంతలో బాబా వెళ్ళిన తరువాత, "అయ్యో!! బాబా ఇంతసేపు కూర్చొన్నప్పటికీ కనీసం అయనకు ఆరతి పట్టలేకపోయామని భార్యాభర్తలిద్దరూ ఎంతగానో విచారించారు. కాగా, ఆ రాత్రి ఆ ప్రేమికునికి ఒక కల వచ్చింది. ఆ కలలో అతను బాబాకు ఆరతి ఇచ్చాడు. అతనికి బాబా యందున్న ప్రేమ, విశ్వాసమే బాబాను అతని యింటికి తీసుకువచ్చింది. బాబాకు ఆరతి ఇవ్వలేకపోయామన్న వారి విచారాన్ని కూడా బాబా వారికి కలలో తీర్చారు. చూశారా!! ప్రేమికుని హృదయంలోని అభీష్టం, బాబా ఎలా నెరవేర్చారో! జైబాబా

**సేకరణ- శ్రీ నిట్ట భీమ శంకరం గారి "మెహెర్ ప్రేమ సుధా స్రవంతి" నుండి.**

## జీవిత సభ్యత్వం

**2019 జనవరి నెలలో పంపిన వారి వివరాలు**

| | | |
|---|---|---|
| 1. | ప్రవీణ్ కుమార్, సింగపూర్ | 1000/- |
| 2. | గౌరు మెహెర్ ప్రసాద్, రాజాం, శ్రీకాకుళం | 1000/- |
| 3. | శ్రీమతి అంజలి, అత్తిలి, పగోజి | 1000/- |
| 4. | లక్ష్మీకాంత్ రెడ్డి, బందంకొమ్ము, సంగారెడ్డి | 1000/- |
| 5. | మూలే లక్ష్మారెడ్డి, ఉప్పరమల్యాల్, కరీంనగర్ జిల్లా | 1000/- |
| 6. | ఎ.వి.వి.ఎస్.ఎన్.వై.ధర్మారావ్, నడిపుడి, తూగోజి | 500/- |
| 7. | యస్. కోటేశ్వరరావు, ఛత్రినాక, హైదరాబాద్ | 1000/- |

# మెహెర్‌బాబా పత్రిక

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000029152, IFSC CODE: IOBA 0001732.**

మెహెర్‌బాబా పత్రిక వార్షిక సభ్యత్వం రూ. 100/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973, IFSC CODE: IOBA 0001732.**

వార్షిక సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్, ద్వారా పంపువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

**మా అడ్రస్:** ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ పోస్టు, సికింద్రాబాద్-500087.
ఫోన్: 99595-53218. **email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: HSE/789/2017-19, **Dt.27-12-2016,** Date of Publication 17th of every month, Posted at Patrika Channel on 19 / 20th every month.